స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 44 | శుక్రవారం, 3 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 44 | FRIDAY, JULY 3, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## బోడుప్పల్ భూపోరాటం ఉద్రిక్తం


- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత అరెస్ట్, ఆపై విడుదల
- ఉద్యమకారుల హామీల అమలుకు డిమాండ్
- పోలీసుల తీరుపై విమర్శలు
- బొల్లారం పిఎస్ ఎదుట ఆందోళన

2




# సవాళ్ల పర్వం

- ఇరువర్గాలు సిద్ధమైనా జరగని చర్చలు
- తెలంగాణ భవన్ వద్ద బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు.. గన్‌పార్క్ వద్ద మంత్రుల హంగామా
- హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతల అరెస్ట్
- సవాల్ చేసి తోక ముడిచారని ఎద్దేవా
- సమాధానం చెప్పలేనప్పుడు సవాళ్లు ఎందుకు?
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్
- బీఆర్ఎస్ నేతల ఆరోపణలు నిరూపిస్తే ముక్కు నేలకు రాసి మంత్రి పదవులకు రాజీనామా చేస్తామని మంత్రి పొన్నం, జూపల్లి ఫైర్

హైదరాబాద్ ప్రతినిధి, జులై 2 (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. సవాళ్లు, ప్రతిసవాళ్లతో పాలిటిక్స్ హీటెక్కాయి. కాంగ్రెస్ పార్టీ రెండున్నరేండ్ల చెత్త పాలనపై బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. అవినీతి, అక్రమాలపై లెక్కలతో పక్కాగా వివరిస్తాననిస్పష్టం చేశారు. డేట్ అండ్ టైం ప్లేస్ ఏదైనా సరే.. 'వరంగల్ ప్రెస్‌క్లబ్‌లోనా? అశోక్‌నగర్‌లోనా? అసెంబ్లీలోనా? వేదిక ఏదైనా బీఆరఎస్ తరఫున తాను చర్చకు వస్తా.. రాహుల్‌గాంధీ వస్తారో? ఇంకెవరొస్తారో తేల్చుకోండి. వి పాలనా వైఫల్యాలను లెక్కలతో బయటపెట్టకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకొంటానని చాలెంజ్ చేశారు. కాగా, కేటీఆర్ సవాల్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తాను తెలంగాణ భవన్‌కు గురువారం 11 గంటలకు వస్తానని మంత్రి ప్రతి సవాల్ విసిరారు. మంత్రి చాలెంజ్‌ను స్వీకరించిన బీఆరఎస్ పార్టీ తెలంగాణ భవన్‌లో మీ కోసం ప్రత్యేకంగా కుర్చీ రెడీగా ఉంది. విదే ఆలస్యం దమ్ముంటే చర్చకు రావాలన్నారు. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అటు తెలంగాణ భవన్, ఇటు గాంధీ భవన్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జూపల్లి వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్ రావు బీఆరఎస్ భవన్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. జూపల్లి వస్తే కేంద్ర ప్రభుత్వ నివేదికలు, ఆర్‌బీఐ లెక్కలు, సాక్ష్యాలతో సహా వివరిస్తామని వారు తెలిపారు. కాగా, జూపల్లితో చర్చకు కేటీఆర్ అవసరం లేదని తాను సరిపోతానని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కావాలంటే కేటీఆర్ కూడా వస్తారన్నారు. ఏ హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. ఎన్ని నెరవేర్చారో చర్చకు బరాబర్ సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ అప్పుల బాగోతాన్ని లెక్కలతో తిప్పికొడుతామన్నారు. సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో తెలంగాణ భవన్‌కు బీఆరఎస్ శ్రేణులు భారీగా తరలి వచ్చారు. ఇదిలావుంటే గురుకులాల్లో టెండర్లలో అవినీతి ఆరోపణలపై చర్చల్లో ట్విస్టు చోటు చేసుకుంది. కేటీఆర్, హరీశ్ రావు గన్‌పార్క్‌కు రావాలని మంత్రులు సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గురుకులాల్లో అవినీతిపై చర్చకు హరీశ్ రావు మిగతా 2లో..

## బిఆర్ఎస్ చేసిన అప్పులపై చర్చకు సిద్ధం

- చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నాం
- ఇంత జరుగుతున్నా కెసిఆర్ ఎందుకు మాట్లాడరు?
- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు



2 లో..

# విబి జిరామ్‌జీపై న్యాయపోరాటం

## పథకం అమలు చేస్తూనే కేంద్రం వైఖరిని ప్రశ్నిస్తాం

ఇకపై పాఠశాలలు, కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బందికీ బ్రేక్‌ఫాస్ట్, లంచ్

- రాష్ట్రవ్యాప్తంగా 1.5లక్షల మందికి ప్రయోజనం
- మూసీ ఫేజ్-1 పనులకు ఆమోదం
- రూ.7,345 కోట్లతో తొలిదశ పాలనా అనుమతులు మంజూరు
- సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో మొత్తం 6,278 పోస్టుల మంజూరు
- గిడ్డంగులు, నవోదయ విద్యాలయాలకు పలుచోట్ల భూ కేటాయింపులు
- తెలంగాణ కేబినేట్‌లో కీలక నిర్ణయాలు
- మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, సీతక్క, అడ్లూరి



హైదరాబాద్, జులై 2 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు మొదటి దశకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.7,345కోట్లతో మొదటి దశ పనులు చేపట్టనున్నారు. టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 పోస్టుల మంజూరుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. దీనికి సంబంధించిన అభ్యంతరాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం తీసుకుంది. కేబినేట్ వివరాలను మంత్రులు పొంగులేటి, సీతక్కలు వివరించారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రజల ఆభిప్రాయాలకు విరుద్ధంగా తొలగించారని మండిపడ్డారు. దీని స్థానంలో విబిజిరామ్ పథకం తేవడం దుర్మార్గమని అన్నారు. మిగతా 2లో..



## పోలీస్ శాఖ కీలక నిర్ణయం

- మాజీ డిజిపిలు సహా పలువురు ఉన్నతాధికారులకు బుల్లెట్‌ప్రూఫ్, ఎస్కార్ట్ వాహనాల తొలగింపు
- అలాగే భారీగా భద్రత కూడా తగ్గిస్తూ ఆదేశాలు
- రాష్ట్రంలో మావోయిస్టుల ప్రభావం తగ్గినందున ఈ నిర్ణయం

2 లో..



## సిఎంతో గిరిజన ఎమ్మెల్యేల భేటీ

- సీతక్క నాయకత్వంలో పలు అంశాలపై చర్చ
- ఏజెన్సీలో అదనగంగా 2వేల ఇందిరమ్మ ఇళ్లకు వినతి

2 లో..



## గంజాయి స్మగ్లర్ల కొత్త ఎత్తులు

- పార్శిళ్ల ద్వారా గంజాయి రవాణా చేస్తున్న నిందితులు
- అంతర్రాష్ట్ర ముఠా కీలక నిందితుడి అరెస్ట్
- మరో నలుగురు పరారీ
- హైదరాబాద్ పోలీసుల ఆపరేషన్‌లో గుర్తింపు
- వివరాలు వెల్లడించిన నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్

2 లో..

## ఏపీ నుంచే అమల్లోకి వీబీ జీరామ్‌జీ పథకం

- రైల్వే కోడూరు నుంచి పథకం ప్రారంభించిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- వీబీ జీరామ్‌జీతో రాష్టాలకు రూ.7.5లక్షల కోట్ల కేంద్ర నిధులు
- ప్రతీ గ్రామ పంచాయతీకి ఏడాదికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు
- వీబీ జీరామ్‌జీ పోర్టల్ ఆవిష్కరణ
- వీబీ జీరామ్‌జీ పథకం భారం కాదు బాధ్యత: చంద్రబాబు
- మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద తోతాపురి మామిడి కొనుగోళ్లకు కేంద్ర మంత్రి హామీ
- పీఎం ఆవాస్ యోజన, పీఎం గ్రామీణ్ సడక్ యోజన కింద రూ.422 కోట్ల నిధుల పత్రం అందజేత

తిరుపతి, జులై 2 (వార్త వేదిక సూర్య):

కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం వీబీ జీరామ్‌జీ ఏపీ నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. ఈ చారిత్రక ఘట్టానికి తిరుపతి జిల్లా రైల్వేకోడూరు వేదికైంది. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన' పథకాన్ని ఏపీ నుంచి ప్రారంభించారు. దీంతో దేశవ్యాప్తంగా ఈ పథకం అమల్లోకి వచ్చింది. ముక్కవారిపల్లిలో రూ.4.55 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన మూడు పనుల్ని ముగ్గురు నేతలూ లాంఛనంగా ప్రారంభించారు. సామాజిక వర్షపు నీటి సంరక్షణ కుంట, మ్యాజిక్ డ్రెయిన్, మిగతా 2లో..



## డిఎస్‌పి ఆస్తులు ₹300 కోట్లకుపైనే..

- ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన పీసీఎస్ డిఎస్‌పి భీమ్‌రెడ్డి
- ఏకకాలంలో 16 చోట్ల ఏసీబీ సోదాలు
- తెలంగాణ, కర్నాటకలో పదుల సంఖ్యలో వ్యవసాయ భూములు, విల్లాలు, ప్లాట్లు ఉన్నట్లు గుర్తింపు
- రూ.43.06 లక్షల నగదు, 2 కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులు, 23 విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం

2 లో..




www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం 3 జులై, 2026
సంపుటి: 2 | సంచిక: 44
Follow:

## సిఎంతో గిరిజన ఎమ్మెల్యేల భేటీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

సచివాలయంలో మంత్రి సీతక్క నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆదివాసీ, గిరిజన శాసన సభ్యులు కలిశారు. పలు అంశాలపైన సీఎంకి వినతి పత్రాలు అందించారు. ఏజెన్సీ ప్రాంతంలోని నియోజకవర్గాల్లో అదనం గా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిర గిరి జల వికాసం పథకం అమలు చేయాలని అన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్ వరకు అప్గ్రేడ్ చేయాలన్నారు. అలాగే ఐటీడీఏ లను మరింత బలోపేతం చేయాలన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అశ్వరావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ,పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు,ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య,భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్‌రావు, ఖానాపూర్ ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు ఉన్నారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్ కూడా ఉన్నారు.

## తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ డీజీపీలతో పాటు ప్రస్తుతం కీలక పోస్ట్‌లలో ఉన్న పోలీస్ అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయంతో మాజీ పోలీస్ అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగించనున్నారు. 20 మంది మాజీ పోలీస్ ఉన్నతాధికారులతోపాటు ప్రస్తుత అధికారులకు బుల్లెట్ వాహనాలు తీసివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మాజీ డీజీపీలు స్వరజిత్ సేన్, ఏకే ఖాన్, ఏకే మహంతి, దినేష్ రెడ్డి, జితేందర్, మహేందర్ రెడ్డి, అనురాగ్ శర్మ, పూర్ణచందర్రావు, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, నవీన్ ఛంద్, డానియల్, వెంకట్రామిరెడ్డి, స్టీఫెన్ రవీంద్ర, ఆరఎస్ ప్రవీణ్ కుమార్, డీటి నాయక్, ఉమేష్ షరీఫ్, రవి గుప్తా. ఇంటెలిజెన్స్ చీఫ్ విజయకుమార్ మొదలైన అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధికారులతో పాటు ప్రస్తుత అధికారులకు కూడా ఈ నిర్ణయం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌లకు బులెట్ ప్రూఫ్ వాహనాలను తీసివేశారు. మాజీ డీజీపీలకు ఉన్న ఎస్కార్ట్ వాహనాలను సైతం తీసివేసింది పోలీస్ శాఖ.

## డిఎస్‌పి ఆస్తులు రూ.300 కోట్లకుపైనే..

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసింది. పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ (పీసీఎస్) విభాగంలో పనిచేస్తున్న భీమ్‌రెడ్డి.. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో గురువారం ఉదయం నుంచి ఏసీబీ అధికారులు సోదాలు కొనసాగించారు. నార్సింగిలో ఆయన ఇల్లు సహా రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కళ్లుచెదిరే రీతిలో ఆస్తులను ఏసీబీ గుర్తించింది. విల్లా, ఇళ్లు, ప్లాట్లు, కమర్షియల్ స్పేస్‌లు, ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూములకు సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణతో పాటు కర్ణాటకలోనూ భీమ్‌రెడ్డికి వ్యవసాయ భూములు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ఆయన ఇంట్లో భారీ స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలు, సుమారు రూ.43.06 లక్షల నగదు, దాదాపు 2 కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులు, 23 విదేశీ మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంబాగ్‌లోని వెస్పెల్లా మెడోస్‌లో విల్లా, టెలికాంనగర్‌లో జీప్లస2 పెంట్‌హౌస్‌తో ఇల్లు, ఒక ప్లాట్, గచ్చిబౌలిలో ఒక ప్లాట్, మణికొండలో 500 గజాల 5 కమర్షియల్ కాంప్లెక్స్‌లో వాటా, 3,000 చదరపు అడుగుల కమర్షియల్ స్పేస్‌లను గుర్తించారు. తెల్లాపూర్‌లో రెండు ప్లాట్లు, ప్రగతి రిసార్ట్స్ సమీపంలో 500 గజాల ప్లాట్, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో 3.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు తేల్చారు. కర్ణాటకలో పెద్ద ఎత్తున వ్యవసాయ భూములు ఉన్నట్లు గుర్తించారు. వేర్వేరు చోట్ల దాదాపు 45 ఎకరాలు ఉన్నట్లు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నాగోల్ కామినేని ఆస్పత్రి సమీపంలో 200 గజాల ప్లాట్, పటాన్‌చెరు జీపీఆర్ హౌసింగ్ సొసైటీ సమీపంలో 400 గజాల ప్లాట్, పటాన్‌చెరులో మరో 200 గజాల ప్లాట్, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్‌లో 1,000 గజాల స్థలం, 2 ఎకరాల వ్యవసాయ భూమి, శ్రీరాఘవేంద్ర రాక్‌శాండ్ మినరల్స్‌లో రూ.75 లక్షల పెట్టుబడి, వికారాబాద్ జిల్లాలో 4.20 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తించారు. డీఎస్పీ బ్యాంకు ఖాతాల్లో రూ.19.91 లక్షల నిల్వలు ఉన్నట్లు ఏసీబీ అధికారులు తేల్చారు. ఆయనపై అక్రమాస్తుల కేసు నమోదు చేశారు. ఆయన తన చట్టబద్ధమైన ఆదాయ వనరులకు మించి అవినీతి, అక్రమ మార్గాల ద్వారా భారీగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో అవినీతి నిరోధక చట్టం కింద ఈ చర్యలు తీసుకున్నారు. ఈ ఆస్తుల యొక్క అసలు మార్కెట్ విలువ డాక్యుమెంట్లలో చూపిన దాని కంటే చాలా రెట్లు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల సవాళ్లు.. ప్రతిసవాళ్లు

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమయ్యారు. ఆరఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి గన్‌పార్క్ బయలు దేరారు. గురుకులాలపై చర్చకు మేము ప్రెస్‌క్లబ్ రమ్మంటే మంత్రులు గన్‌పార్క్ రమ్మన్నారు. మాకు ఎలాంటి భేషజాలు లేవు. విరు రమ్మన్నారు మేము వస్తున్నామని తెలిపారు. చర్చకు ఎక్కడికైనా మేము సిద్ధమని పేర్కొన్నారు. ఎలాంటి గొడవలు వద్దు కూర్చొని మాట్లాడుకుందామన్నారు. డ్రగ్స్ సరఫరా చేసే వారికి టెండర్లు ఇచ్చారని ఆరోపించారు. ఒకవేళ మంత్రి జూపల్లి తెలంగాణ భవన్‌కు వెళ్తే..కేటీఆర్ చర్చించేందుకు రెడీగా ఉన్నారని పేర్కొన్నారు.కాగా, గన్‌పార్క్‌కు బయలు దేరిన హరీశ్ రావును పోలీసులు అడ్డుకోవడంతో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ముగ్గురు మంత్రులు రమ్మంటేనే మేము వెళ్తున్నాం. ఎందుకు ఆపుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. కావాలంటే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఫోన్ చేయాలని పోలీసులకు సూచించారు. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని చర్చలను అడ్డుకుంటుందని హరీశ్ రావు మండిపడ్డారు.మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ భవన్ నుంచి గన్‌పార్క్‌కు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆరఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కారు దిగి పాదయాత్రగా వెళ్లేందుకు హరీశ్ రావు యత్నించారు. ఈ క్రమంలో అక్కడ జరిగిన తోపులాటలో ఆయన కిందపడిపోయారు. ఆ వెంటనే మాజీ మంత్రిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరీశ్‌తో పాటు మాజీ మంత్రులు, బీఆరఎస్ నేతలను అరెస్ట్ చేశారు. దీంతో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం పారిపోయిందంటూ దుయ్యబట్టారు. అవినీతి జరిగింది కాబట్టే భయపడుతున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా గన్‌పార్క్‌కు ముగ్గురు మంత్రులూ చేరుకుని.. అమరవీరుల స్థూపం దగ్గర కూర్చున్నారు. మంత్రులకు మద్దతుగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గన్‌పార్క్‌కు వచ్చారు. తెలంగాణ మంత్రులు, మాజీ మంత్రుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో గన్‌పార్క్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. అటు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్, తెలంగాణ భవన్ దగ్గర కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### సమాధానం లేనప్పుడు సవాళ్లు ఎందుకు?: కెటిఆర్

అసత్యాలతో ప్రజలను మబ్బే పెట్టే కార్యక్రమం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోందని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు విమర్శించారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ విడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలకు సమాధానం ఇచ్చే తెగువ కాంగ్రెస్ సర్కార్‌కి లేదని ఎద్దేవా చేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సవాల్ చేశారని.. ప్రెస్‌క్లబ్‌కి వెళ్తే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుల విషయంలో దమ్ముంటే రావాలని సీఎం సవాల్ చేశారని తెలిపారు. పలు విషయాలపై చర్చించడానికి తాము సిద్ధమని రేవంత్‌రెడ్డికి చెప్పామని.. ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. సవాల్ విరిసిన ముఖ్యమంత్రి పారిపోయారని సెటైర్లు గుప్పించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్యలో సవాల్ విసిరారని.. సీఎం పంపితే జూపల్లి వస్తున్నారని తాము అనుకున్నామని.. కానీ పనికి మాలిన డైలాగ్‌లను జూపల్లి కొడుతున్నారని వ్యగ్యంగా అన్నారు. సవాల్ విసిరి మంత్రులు పారిపోతున్నారంటేనే.. ఈ ప్రభుత్వ అసమర్థత ఏంటో తెలిసిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు చర్చకు బయల్దేరగానే ఈ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయించిందని ప్రశ్నించారు. గన్‌పార్కు రమ్మన్నారని.. వెళ్తుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. చేతకాని వాళ్లు ఎందుకు సవాల్ విసరాలని నిలదీశారు. అసెంబ్లీలో తనకు గంట సమయం ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

# బిఆర్ఎస్ చేసిన అప్పులపై చర్చకు సిద్ధం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

బీఆరఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత ప్రభుత్వం రూ.7.3 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.74వేల కోట్ల అప్పు చేసిందన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా. తాము అప్పులు చేయలేదని కేసీఆర్ చెప్పాలి. నేను చెప్పింది అబద్ధమైతే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నా. కార్పొరేషన్ పేరుతో అప్పు చేసి కాళేశ్వరం కట్టామని చెబుతున్నారు. అది నిజమా కాదా చెప్పాలన్నారు. ఇలా అప్పులు చేసి, ఎలా తీరుస్తారో ఎందుకు చెప్పలేదన్నారు. ఆ అప్పులను రైతుల నుంచి వసూలు చేస్తారా? ఒక్కో రైతు నుంచి రూ.20 లక్షలు వసూలు చేస్తారా?మేం చేసిన ఆరోపణలపై కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదన్నారు. నా వద్ద ఉన్న రికార్డులు, కాగితాలు ఇస్తా.. చర్చకు రావాలి. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ ఇంకా బుకాయిస్తున్నారు. బీఆరఎస్ చేసిన అప్పులను కేసీఆర్ స్వయంగా విడియాకు చెప్పాలి. గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు రూ.6వేల కోట్ల వడ్డీ కడుతున్నామని జూపల్లి అన్నారు. మరోవైపు అప్పులపై చర్చించేందుకు తెలంగాణ భవన్‌కు వస్తానన్న మంత్రి జూపల్లి ఎందుకు రాలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆయన కోసం కేటీఆర్ వేచి చూస్తున్నారని అన్నారు. చర్చకు సవాల్ విసిరిన మంత్రులు తోక ముడిచి పారిపోయారని విమర్శించారు.

# విబి జిరామ్‌జీపై న్యాయపోరాటం

(మొదటి పేజీ తరువాయి)

విధిలేని పరిస్థితిలో దీనిని ఆమోదిస్తూనే, దీనిపై న్యాయపోరాటం చేయాలని కేబినెట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను సంప్రదించకుండా ఏకపక్షంగా అమల్లోకి తెచ్చిన 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై రాష్ట్ర మంత్రివర్గం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ కొత్త చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, ఇది ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫారసులపై చర్చించారు. ఉపాధి హామి పథకంలో ఎలాంటి మార్పులు చేయవద్దని గత జనవరిలోనే అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, మరోసారి కేంద్రానికి నిరసన తెలపాలని నిర్ణయించారు. అయితే, ఇతర రాష్ట్రాలన్నీ దీనికి ఆమోదం తెలపడం, ఉపాధి హామి కూలీలకు పని కల్పించాలనే ఉద్దేశంతో గత్యంతరం లేని పరిస్థితిలో ఈ చట్టాన్ని జులై 1 నుంచి రాష్ట్రంలో అమలు చేసేందుకు నోటిఫికేషన్ జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కానీ, ఈ నిబంధనలపై సుప్రంకోర్టులో న్యాయపోరాటం చేయాలని, పార్లమెంట్‌లోనూ కేంద్రాన్ని నిలదీయాలని మంత్రివర్గం నిర్ణయించింది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అందించే అల్పాహారం, పాలు , మధ్యాహ్న భోజనాన్ని ఇకపై వారితో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బందికి కూడా అందించాలని కేబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించే సంకల్పంతో పాటు, భోజన వితరణలో జవాబుదారీతనం పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల రాష్ట్రంలో దాదాపు లక్షన్నర మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, పాఠశాల సిబ్బందికి ప్రయోజనం చేకూరనుంది.కొత్తగా అందుబాటులోకి వస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో భారీ ఎత్తున నియామకాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. సనత్ నగర్, ఎల్.బి.నగర్, అల్వాల్ టిమ్స్ ఆసుపత్రులతో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా మొత్తం 6,278 డాక్టర్లు, వైద్య సిబ్బంది పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో 1,494 రెగ్యులర్ పోస్టులు, 549 కాంట్రాక్ట్ పోస్టులు, 4,235 ఔట్ సోర్సింగ్ పోస్టులు ఉన్నాయి. ఈ ఆసుపత్రులను నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని, ఇక్కడ అందించే వైద్య సేవలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు కూడా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.మసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఫేజ్ఏ పనులకు మంత్రివర్గం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. తొలి దశలో హిమాయత్ సాగర్ నుంచి ఈసా, ఉస్మాన్ సాగర్ నుంచి మసా ప్రవాహాలు ప్రారంభమయ్యే చోటు నుంచి బాపూఘాట్ వరకు 21 కిలోమీటర్ల పొడవునా అభివృద్ధి పనుల కోసం రూ. 7,345.12 కోట్ల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు పనులు , నిర్వహణ కోసం నూతనంగా 147 పోస్టుల సృష్టికి, అలాగే ఇతర శాఖల నుంచి అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకునేందుకు అంగీకారం తెలిపారు. నిత్యావసర వస్తువుల గోదాముల నిర్మాణానికి గాను తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు మార్కెట్ రేటు ప్రకారం భూములను కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికుంట గ్రామంలో 50 ఎకరాలు, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కర్కాలపహాడ్ గ్రామంలో 10 ఎకరాల భూమిని కేటాయించనున్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలకు స్థలాలను కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు కోసం మహబూబ్‌నగర్ జిల్లా పెద్దాయిపల్లి గ్రామంలో 20.18 ఎకరాలు, సూర్యాపేట జిల్లా కోదాడలో 19.12 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. అలాగే, జగిత్యాల జిల్లా చల్‌గల్ గ్రామంలో కొత్తగా కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని మంత్రివర్గం తీర్మానించింది. గోదాములు, విద్యాలయాలు, సంస్థల నిర్మాణం కోసం స్థలాలు కేటాయించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో పాటు 1.50 లక్షల మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల నుంచి, సిబ్బంది నుంచి ప్రభుత్వానికి అందిన విజ్ఞప్తులను పరిశీలించిన ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గం దీనిపై సానుకూలంగా స్పందించింది. ఉపాధ్యాయులు మరియు స్కూల్ సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు, ఒత్తిడి లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుందని క్యాబినెట్ అభిప్రాయపడింది. తాజాగా జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనకు అధికారికంగా ఆమోద ముద్ర వేశారు. విద్యార్థులతో పాటు ఒకే పంక్తిలో ఉపాధ్యాయులు కూడా భోజనం చేయడం వల్ల పాఠశాలల్లో సమానత్వం పెంపొందడమే కాకుండా, భోజనం నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడానికి వీలవుతుందని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయంపై ఉపాధ్యాయ లోకం హర్షం వ్యక్తం చేస్తోంది.

# స్పీడ్ పోస్ట్‌లో గంజాయి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. రైళ్లు, విమానాల ద్వారా వచ్చిన స్పీడ్ పోస్ట్ పార్సిళ్లకు స్కానింగ్ లేకపోవడంతో సరఫరా సులభమైందన్నారు. దీంతో ఇక పోస్టల్ పార్సిళ్లకు తప్పనిసరి స్కానింగ్ అమలు చేయాలని కేంద్ర శాఖలకు లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఎసఆర్ నగర్, గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్సిల్‌పై అనుమానం కలిగి దర్యాప్తు చేశామని.. హైదరాబాద్‌కు వచ్చిన 2 పార్సిల్స్ ఫ్లైట్‌లోనే వచ్చాయన్నారు. నగరంలోని అన్ని కొరియర్ సంస్థలకు ప్రతి పార్సిల్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని ఆదేశాలు జారీ చేస్తాన్నారు. అనుమానాస్పద పార్సిళ్లు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అధికారులు, గుడిమల్కాపూర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నిందితుల్ని అరెస్ట్ చేశారన్నారు. గంజాయిను స్పీడ్ పోస్ట్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నారని.. జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రాను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇంటర్ చదివిన సత్యం మిశ్రా పెయింట్ పని చేసి మానేశాడని.. ఆ తర్వాత లారీ డ్రైవర్‌గా పనిచేశాడన్నారు. 2018లో గంజాయికి అలవాటు పడ్డ మిశ్రా.. రాహుల్ జై, సచిన్ మిశ్రా, సంతోష్‌తో సిండికేట్‌గా ఏర్పడి.. సొంత ఊరిలోనే గంజాయి పంట వేశారని తెలిపారు. ఊరిలో చాలా మందితో గంజాయి పంట పండించి కొనుగోలు చేసి కస్టమర్లకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. స్పీడ్ పోస్ట్, కొరియర్ సేవల ద్వారా 21 రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్, ముంబై, చెన్నై, ఢిల్లీ, బెంగళూరు సహా పలు నగరాలకు గంజాయి సరఫరా చేస్తున్నారని సజ్జనార్ తెలిపారు. పార్సిళ్లలో మందులు ఉన్నట్లు తప్పుడు డిక్లరేషన్ ఇచ్చి పోస్టల్ అధికారులను మోసగిస్తున్నారని.. ఇన్సీ బజార్, ఫుస్రో పోస్టాఫీసుల నుంచి స్పీడ్ పోస్ట్ ద్వారా పార్సిళ్లు బుక్ చేసినట్లు గుర్తించామన్నారు. వాట్సాప్, సోషల్ విడియా ద్వారా ఆర్డర్లు తీసుకుని జఖప ద్వారా నగదు లావాదేవీలు జరిగేవన్నారు. రోజుకు 80 '100 ఆర్డర్లు వస్తుండగా.. అందులో 8 నుంచి 10 వరకు స్పీడ్ పోస్ట్ పార్సిళ్ల ద్వారా గంజాయి పంపిణీ చేస్తున్నారన్నారు. ఒక్కో పార్సిల్‌లో 50 250 గ్రాముల గంజాయి ఉంచుతూ డెలివరీ చేస్తున్నారని.. ఒక్కో ప్యాకెట్ రూ.1,500 నుంచి రూ.8,000 వరకూ విక్రయిస్తున్నట్లు తెలిపారు. రోజుకు సుమారు రూ.1 లక్ష ఆదాయం లభించగా.. నెలకు రూ.30 లక్షల నుంచి రూ.35 లక్షలు, ఏడాదికి రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల టర్నోవర్ ఉందన్నారు. సరఫరాదారులు, కస్టమర్స్ మధ్య కోడ్స్ ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ జరుగుతుందని తెలిపారు. వాట్సాప్‌లో వివిధ కోడ్స్ ద్వారా కస్టమర్స్ గంజాయి ఆర్డర్ చేస్తున్నారని అన్నారు. వచ్చిన డబ్బుతో నిందితులు బంగారం, లగ్జరీ వాహనాలు కొనుగోలు చేశారని సీపీ వెల్లడించారు. నిందితులు పలు బ్యాంక్ ఖాతాలు, ఐడీలతో మనీలాండరింగ్ చేసినట్లు గుర్తించామన్నారు.



## బోడుప్పల్‌లో భూపోరాటం ఉద్రిక్తత

హైదరాబాద్, జులై 2 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితను బోడుప్పల్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని బోడుప్పల్‌లో భూ పోరాటానికి టీఆరఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా బోడుప్పల్ చేరుకుని భూ పోరాటం చేస్తున్న కవితను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో టీఆరఎస్ కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. తోపులాట చోటు చేసుకోవడంతో కవితతో పాటు టీఆరఎస్ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉప్పల్‌లో ఈరోజు తెలంగాణ ఉద్యమకారులు, మహిళల రక్తం చిందిందని కవిత అన్నారు. బొల్లారం పీఎస్ వద్ద టీఆరఎస్ చీఫ్ మాట్లాడుతూ.. మహిళలు, తెలంగాణ ఉద్యమకారులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామిలను మాత్రమే అడిగాం తప్ప వేరే డిమాండ్లు ఏవి అడగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నేటి నుంచి కౌంట్‌డౌన్ స్టార్ట్ అయ్యిందన్నారు. ఉద్యమకారులకు వాళ్లు ఇస్తామన్న 250 గజాల స్థలం ఇవ్వాలని మాత్రమే అడిగామని తెలిపారు. కచ్చితంగా ఉద్యమకారులకు ఇస్తామన్న హామిలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామిలు అడిగితే ఉద్యమకారులపై లాఠీఛార్జ్ చేసి రక్తం చిందేలా కొట్టడం అన్యాయమన్నారు. ఉద్యమకారులకు ఇస్తామన్న హామిలను ఈ ప్రభుత్వానికి రోజూ గుర్తు చేస్తూనే ఉంటామని కవిత స్పష్టం చేశారు.

## ఏపీ నుంచే అమలోకి వీబీ జీరామ్‌జీ పథకం

(మొదటి పేజీ తరువాయి)

మొక్కల పెంపకం కార్యక్రమాలను వీబీ జీ రామ్ జీ మిషన్ కింద తొలుత చేపట్టారు. ఈ పథకం కింద స్థానిక లబ్దిదారులకు కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎంలు కలిసి వీబీజీ రామ్ జీ జాబ్ కార్డులను అందజేశారు. కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్ లు వీబీ జీ రామ్ జీ ప్రోత్సాహక గీతాన్ని ఆవిష్కరించారు. ఈ పథకం కింద సమాచార బుక్ లెట్, కంపెండియం ఆఫ్ ఆర్టికల్స్ ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విడుదల చేశారు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజివికా మిషన్ పోర్టల్ ను నేతలు ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..” వీబీ జి రామ్ జీ పథకం ఏపీలోని రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావటం చారిత్రాత్మకం. గతంలో నరేగా రాయలసీమ ప్రాంతం నుంచే ప్రారంభమైంది. ఇప్పుడు కూడా వీబీజీ రామ్ జీ పథకం ఇక్కడి నుంచే ఆవిష్కృతం అయ్యింది. కేంద్రం నుంచి రూ.7,700 కోట్లు, రాష్ట్రం మరో రూ.4 వేల కోట్ల వ్యయంతో వీబీజీ రామ్ జీ కింద పనులు చేపడతాం. రూ.11 వేల కోట్ల పైచిలుకు మొత్తంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో ఈ పథకం కింద గ్రామాల రూపు రేఖలు మారతాయి. 125 రోజుల పని దినాలతో గ్రావిణ అభివృద్ధికి కావాల్సిన ఏ పనైనా చేపట్టేందుకు వీబీజీ రామ్ జీ కింద అవకాశం కల్పిస్తోంది. రహదారులు, డ్రైనేజీలు, కాలువలు ఇలా వేర్వేరు ఆస్తుల కల్పనకు ఆస్కారం ఉండేలా ఈ పథకం వినియోగిస్తాం. జియో ట్యాగింగ్, బయోమెట్రిక్ లాంటి సాంకేతికతతో పూర్తి పారదర్శకంగా ఈ పథకం నిర్వహిస్తాం. గాలేరు నగరి నుంచి కోడూరుకు నీళ్లు తీసుకువస్తాం, జలధార ద్వారా భూగర్భ జలాలను కూడా పెంచుతాం. రాష్టాలు వ్యయం చేసేలా ఈ పథకం చేపట్టటం భారం కాదు బాధ్యత. 13,226 గ్రామాల్లో ఒకే మారు గ్రామసభలు పెట్టి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఘనత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కే దక్కింది. 7,000 కి.వి. మేర సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 నీటి తొట్టెలు, 1.07 లక్షల ఫార్మ్ పాండ్లు, 1,373 కి.వి మేర గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, 1.66 లక్షల ఎకరాల్లో పండ్ల తోటల సాగు జరిగింది. ఉపాధి హావి పనుల నిమిత్తం 55.44 కోట్ల పని దినాలు కల్పించి, రూ.16,695 కోట్లు ఖర్చు చేశానీ. ఈ ఏడాది 10 వేల కి.వి. గ్రావెల్ రోడ్లు, 1,500 కి.వి. సిమెంట్, బీటీ రోడ్లు, 500 కి.వి. మేజిక్ డ్రైన్లు, లక్ష ఎకరాల్లో పండ్ల తోటలు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యంగా పొలాలకు వెళ్లే డొంక రోడ్లు కూడా జీ రామ్ జీ పథకం కింద నిర్మించవచ్చు”. అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జల్ జీవన్ మిషన్ సహా 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను గత పాలకులు నిర్వీర్యం చేస్తే వాటిని తిరిగి పునరుద్ధరించామని సీఎం అన్నారు. రూ.28 వేల కోట్లతో వివిధ పథకాలు చేపడుతున్నామని.. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి రెండేళ్లలో మాట నిలుపుకున్నామని వివరించారు. సీఎం మాట్లాడుతూ “కేంద్రం అమరావతికి సహకారం అందించింది. వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతోంది. ఎన్నికల ముందు ఓ మాట ఎన్నికలు అయ్యాక మరో మాట మాట్లాడారు. ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పాట పాడుతున్నారు. ఇది ఎవరికైనా అర్థం అయ్యిందా. అమరావతిని ఆపటం ఎవరి తరమ కాదు. పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల కంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టటంతో పాటు రైల్వే జోన్ సాధించాం. గూగుల్ డేటా సెంటర్ తో పాటు పుట్టపర్తిలో ఆమ్కా ఫైటర్ జెట్ తయారీ యనిట్ వస్తోంది. రాయలసీమను అన్ని రంగాల్లోనూ అగ్రస్థానంలో నిలుపుతాం. దేశంలోనే ఉద్యాన పంటలకు కేంద్రం రాయలసీమ. త్వరలోనే రూ.40 వేల కోట్లతో ప్రభుత్వం, రూ.60 వేల కోట్ల ప్రైవేటు ప్రైవేటు పెట్టుబడులు తెస్తాం. మదనపల్లిలో హార్టీకల్చర్ హబ్ కు త్వరలోనే శంకుస్థాపన చేస్తాం. సత్యవేడులో హీరో మోటార్స్ సైకిళ్ల తయారీ యనిట్ ఉంది. తిరుపతిలో బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ ప్లాంట్ వస్తోంది. ప్రజల మనిషి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అడిగిన వెంటనే సమస్యల్ని పరిష్కరిం చారు. తోతాపురి మామిడి రైతులను ఆదుకునేందుకు, రహదారులు, పీఎంఏవై కోసం నిధులు ఇచ్చారు. దీనికి ధన్యవా దాలు తెలియచేస్తున్నాను. ఈ వీబీ జీ రామ్ జీ పథకం ద్వా రా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో గ్రావిణ ప్రాం తాలు అభివృద్ధి చెందుతాయి. స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా ఏపీని తయారు చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుం ది. బంగారం గనులు ఉన్న జొన్నగిరి పేరును చారిత్రక పేరు స్వర్ణ గిరిగా మార్చాం.

Follow:
శుక్రవారం
03, జులై 2026
సంపుటి : 2 సంచిక : 44
www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENERAL NEWS
యాదాద్రి భువనగిరి
https://epaper.vaarthavedikasurya.com





## మాతృ ప్రేమని ప్రపంచానికి చాటడానికి కృషి చేస్తాను..

### టీ ఎస్ సి వై రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది నర్రి స్వామి

చౌటుప్పల్ జులై 2 వార్త వేదిక సూర్య



మాతృదేవోభవ సంస్థ నుంచి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షునికి ఘన సన్మానం చేసిన మాతృదేవోభవ సంస్థ చైర్మన్ శ్రీధర్, మాజీ కేంద్ర మంత్రివర్యులు వేణుగోపాల చారి ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ వరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ మాతృ ప్రేమని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పడం కోసం మాతృదేవోభవ సంస్థను ఏర్పాటు చేసిన శ్రీధర్ అభినందనీయులు అదేవిధంగా మేము చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను గుర్తించి మాతృదేవోభవ సంస్థ మములను సన్మానం చేయడం అనేది చాలా సంతోషకరం ఈ సన్మానంతో మా యొక్క బాధ్యత సమాజం పట్ల మాతృ ప్రేమ పట్ల మరింత పెరిగిందని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా మాతృ ప్రేమని అందరికీ పంచే విధంగా నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు.

## పి హెచ్ సి కేంద్రం ఏర్పాటు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

చౌటుప్పల్ జూలై 2 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ మండలంలోని జైకేసారం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి సెంటర్ ఏర్పాటు చేయాలని యాదాద్రిభువనగిరి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జైకేసారం గ్రామంలో ప్రభుత్వ హాస్పిటల్ కొరకు 500 గజాల అందుబాటులో ఉన్నదని అన్నారు. చౌటుప్పల్ మండలంలో తంగడపల్లి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండడంతో ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో లేదని జైకేసారం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని అన్నారు ప్రజల ఆరోగ్య దృష్ట్యా జై కేసారం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. డిమాండ్ చేసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగరికిష్టయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, సిపిఎం గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, సిపిఎం మండల కమిటీ సభ్యులు బోదాస్ వెంకటేశం, నాయకులు దొడ్డి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.


## జూలై 4న దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి ఘనంగా నిర్వహిద్దాం

యాదాద్రి భువనగిరి, వార్తా వేదిక సూర్య



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి జూలై 4న యాదాద్రి జిల్లా వ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించాలని గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. గురువారం భువనగిరిలో పత్రికా ప్రకటన విడుదల చేసి విలేఖరులతో ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో రైతులు,మహిళలు,అణగారిన వర్గాలపై జరిగిన దోపిడీ,అన్యాయాలు, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పీడిత ప్రజల పక్షాన భూమి భుక్తి కోసం వెట్టి నుండి విముక్తి కోసం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు.ఆయన త్యాగం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిందని,అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి చిరస్మరణీయ ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.ఆయన వర్ధంతి సందర్భంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు,పట్టణాలు గ్రామాల్లో దొడ్డి కొమురయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం,ర్యాలీలు,సాంస్కృతిక కార్యక్రమాలు,చర్చా వేదికలు నిర్వహించాలని సూచించారు.ముఖ్యంగా యువతకు దొడ్డి కొమురయ్య పోరాట గాథను పరిచయం చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థి,యువజన సంఘాలు, వృత్తిదారులు పరస్పర సమన్వయంతో ముందుకు వచ్చి వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.అలాగే దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం,సామాజిక న్యాయం కోసం జరిగే పోరాటాల లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.అమరవీరుడు దొడ్డి కొమురయ్య త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ, యన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి భావితరాలకు స్ఫూర్తి నిలపాలని ఈ సందర్భంగా మద్దెపురం రాజు విజ్ఞప్తి చేశారు.

## పారిశుధ్య నరకకూపంగా శివరాంపల్లి ప్రశాంత్ కాలనీ: జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం!



రాజేంద్రనగర్, జులై 02 ( వార్త వేదిక సూర్య ) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రశాంత్ కాలనీ నివాసితులు నరకప్రాయమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. అధికారులు, పాలకుల పట్టింపు లేనితనంతో కాలనీలో పారిశుధ్యం పూర్తిగా పడకేసింది. పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయిం చడంలో జీహెచ్ఎంసీ ఘోరంగా విఫలం కావడంతో, వీధులన్నీ అస్తవ్యస్తంగా తలపిస్తున్నాయి.?రోడ్లపై చెత్త కుప్పలు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీ మురుగుతో కాలనీవాసులు కనీసం ఊపిరి తీసుకోలేని పరిస్థితి నెలకొంది. వీధుల్లో నడవాలంటేనే ప్రజలు ముక్కులు మూసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దోమల ఉధృతితో ఇళ్లలోనే ఉండలేకపోతున్నామని, విష జ్వరాల బారిన పడుతున్నామని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పన్నులు వసూలు చేయడంలో చూపే శ్రద్ధ, కనీస సదుపాయాలు కల్పించడంలో ఎందుకు లేదు?" అంటూ కాలనీవాసులు అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, తక్షణమే పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి యుద్ధప్రాతిపదికన పారిశుధ్య పనులు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# చౌటుప్పల్ ఎంఈఓ కార్యాలయం ముట్టడి

### - ఎంఈఓ ఆచూకీ తెలపాలని పోలీసులకు పిటిషన్

చౌటుప్పల్ జూలై 2 వార్తా వేదిక సూర్య



అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల్ మండల విద్యాధికారి (ఎంఈఓ) కార్యాలయాన్ని ముట్టడించారు. విద్యార్థుల సమస్యలు, ప్రైవేట్ పాఠశాలల అక్రమాలు, ప్రభుత్వ నిబంధనల అమలుపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎంఈఓ స్పందించకపోవడం, కార్యాలయ సమయాల్లో ప్రజలకు అందుబాటులో లేకపోవడం, బాధ్యతలను విస్మరించడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

నిరసనలో భాగంగా ఎంఈఓ కుర్చీని కార్యాలయం బయటకు తీసుకువచ్చి, దానిపై "ఎంఈఓ ఎక్కడ?", "ప్రజలకు అందుబాటులో లేని అధికారి" అనే సందేశాలతో వినూత్నంగా ఆందోళన నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజల సమస్యలు వినాల్సిన అధికారి కార్యాలయంలో లేకపోవడం విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని నాయకులు విమర్శించారు.

అనంతరం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, ప్రజలకు అందుబాటులో లేకుండా విధులకు గైర్హాజరవుతున్న మండల విద్యాధికారి (ఎంఈఓ) ఆచూకీ గుర్తించి తెలియజేయాలని కోరుతూ సీఐ కి పిటిషన్ సమర్పించారు. ప్రభుత్వ అధికారి ఆచూకీ కోసం పోలీసులను ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని, ఇది విద్యాశాఖ పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోందని అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పేర్కొన్నారు.

చౌటుప్పల్ మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక ఫీజులు వసూలు చేయడం, విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేయడం వంటి అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, విధులను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుండా అధికారులు ఇదే నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయికి, అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా విస్తరిస్తామని అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాలు హెచ్చరించాయి. ఈ సందర్భంగా అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్, పల్లె మధు, దిండు భాస్కర్, నలపరాజు రమేష్, కొండూరు వెంకన్న, బండి గారి శ్రీధర్, పబ్బు వంశీ, తిగుల్ల శ్రీను, ఒంటెద్దు లింగస్వామి, రాఘవ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించబోమని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండని అధికారులపై ప్రభుత్వం బాధ్యతాయుతమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పు రామకృష్ణ, కొల్లూరు నవీన్, అత్తు, చింటూ, హరీష్,ప్రవీణ్, ఇర్ఫాన్ , రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించే జీవో మున్సిపల్ కాంట్రాక్ట కార్మికులకు వర్తించదా?




తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పాండు

యాదాద్రి భువనగిరి జులై 2 వార్తా వేదిక సూర్య

రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించే జీవో మున్సిపల్ కాంట్రాక్టర్లకు వర్తించదని తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పాండు అన్నారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరిలోని సుందరయ్య భవనంలో మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఊదరి రరామ్ చందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పై ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నదని ప్రతినెల 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ అన్ని రంగాల ఉద్యోగ కార్మికులకు వేతనాలు చెల్లించింది కానీ నేటి వరకు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల అకౌంట్లోకి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల అకౌంట్ లోకి పడలేదని కార్మికుల పట్ల ఎందుకు కార్మికులు కనబడతలేరని ఏళ్ల తరబడిన మున్సిపాలిటీలలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాలలో కాపాడుతూ పట్టణాలను శుభ్రం చేయడం జరుగుతుందని పట్టణాలను అధికారంలోకి వచ్చే ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలు ఏ ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదు కార్మిక చట్టాలు స్థానికంగా అధికారుల వేధింపులు జరుగుతున్న పట్టించుకోవడంలేదని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను పనిచేస్తున్న కులాలకు చెందిన అతడు కులాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సంబంధించిన నిరీక్షణ భయంతో పనిచేస్తున్నాను పనిచేస్తున్నారని అలాంటి కార్మికుల పట్ల వేతనాలు రెగ్యులర్ గా వేత్తనాలు చెల్లించడంలో కనిపించడంలో ఎందుకు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన తర్వాత అనుకూలంగా వేతనాలు ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ సౌకర్యం ఇందిరమ్మ ఇందులో ఇల్లు కట్టుకోవడానికి రుణ సౌకర్యం బకాయిగా ఉన్న వేతనాలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిరిపంగి రవి బట్టుకొండయ్య దాసరి నరసింహ ఆడెపు వెంకటేశం చింతల అశోక్ ఉమేష్ గ్యార స్వామి చింతల కిష్టమ్మ రేణుక శాంతమ్మ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# చేనేత సహకార సంఘం ఎన్నికల్లో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ప్యానెల్ నామినేషన్ దాఖలు

చౌటుప్పల్ జులై 2 వార్తా వేదిక సూర్య



చేనేత సహకార సంఘం ఎన్నికల నేపథ్యంలో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ప్యానెల్ సభ్యులు ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ప్యానెల్‌కు పలువురు ప్రజాప్రతినిధులు, చేనేత నాయకులు తమ మద్దతు ప్రకటించారు. చేనేత సహకార సంఘంలో మొత్తం 549 ఓటర్లు ఇందుకుగాను 10 మంది పురుషులు ఇద్దరు మహిళలు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి కందగట్ల బిక్షపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బడుగుల లక్ష్మయ్య, పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మాజీ అధ్యక్షులు గోశిక చక్రపాణి, మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, సంఘం ఉపాధ్యక్షులు బడుగు అంజయ్య, శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు బడుగు జయప్రకాష్, డైరెక్టర్ గోశిక చంద్రకళ పాల్గొని ప్యానెల్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ప్యానెల్ సభ్యులు బడుగు మోహన్ బాబు, గోశిక శ్రీకాంత్, కాటబత్తిని భీమయ్య, గోశిక నరసింహ, దోర్నాల లక్ష్మీనారాయణ, పాపని రామకృష్ణ, గోశిక లక్ష్మీపతి, బడుగు సావిత్రమ్మ, బత్తుల మానస తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధి, సభ్యుల ప్రయోజనాల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల్లో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ప్యానెల్‌కు చేనేత కార్మికులందరూ మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బోనాల పండుగకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి



### : జోనల్ కమిషనర్‌కు బీజేపీ వినతి

రాజేంద్రనగర్, జులై 02 ( వార్త వేదిక సూర్య ) : రాజేంద్రనగర్ డివిజన్‌లో త్వరలో ప్రారంభం కానున్న పవిత్ర ఆషాఢ మాస తెలంగాణ బోనాల పండుగను పురస్కరించుకుని వివిధ పోచమ్మ దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. పండుగ సందర్భంగా దేవాలయాల వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే నేపథ్యంలో ముందస్తుగా అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కోరారు. ముఖ్యంగా దేవాలయాల పరిసర ప్రాంతాల్లో దెబ్బతిన్న సీసీ రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా శుభ్రపరచి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భక్తులకు తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం, భక్తులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సమస్యలను పరిశీలించి, పండుగకు ముందే అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై. శ్రీధర్, బొక్క బాల్ రెడ్డి, పవన్, రాజశేఖర్ రెడ్డి, సదానందం, పి. రవీందర్, యాదగిరి, రవి, వేణు, కిరణ్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఎన్‌జీఓస్ కాలనీలో ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ

### బీఎల్‌వోలకు బీఎల్ఏలు సహకరించాలి: సూపర్‌వైజర్ సంబరాజు

రాజేంద్రనగర్, జులై 02 ( వార్త వేదిక సూర్య ) :



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా గురువారం టీఎన్‌జీఓఎస్ కాలనీలో ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సంబరాజు, బీఎల్‌వో తిరుపతమ్మ కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సంబరాజు మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో ఎంతో శ్రమించి ఫారాల పంపిణీ, సేకరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) పూర్తి సహకారం అందించాలని కోరారు.ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలతో ఫారాలను సక్రమంగా నింపి నిర్ణీత గడువులోగా బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు కావడంతో పాటు, తప్పులు సవరించేందుకు ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## దేవరకద్రలో జూనియర్ సివిల్ జడ్జి - కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభత్సవం

### పాల్గొన్న జిల్లా జడ్జి,కలెక్టర్,ఎస్పీ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



మహబూబ్ నగర్ జులై 2 (వార్తా వేదిక సూర్య ) : దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో కోర్ట్ ను, హైకోర్ట్ జడ్జ్ లు వర్చువల్ గా ప్రారంభించారు, ఈ కార్యక్రమం లో భాగంగా దేవరకద్ర లో కోర్టు ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అభినందనలు తెలియజేసి, సన్మానించిన జిల్లా జడ్జ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ అడ్వకేట్లు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాయిపల్లి తండాలో ఇందిరమ్మ ఇండ్లతో సొంత ఇంటి కల

### నూతన గృహప్రవేశం ప్రారంభించిన ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

మహబూబ్ నగర్ జులై 2 వార్తా వేదిక సూర్య :



అడ్డకుల మండల పరిధిలోని తిమ్మాయిపల్లి తండాలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం ప్రారం భించిన ఎమ్మెల్యే జి.మధు సూదన్‌రెడ్డి సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా తాగునీటి సమస్య ను పరిష్కరించేందుకు నిధుల నుండి వేయించిన 4 తాగునీటి బోర్ ల ప్రారంభోత్సవంతో పాటు పది లక్షల నిధులతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే వారికి తాండా వాసులు,మహిళలు మంగళ హారతులు, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు, తదనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తన కుటుంబం తరపున నూతన వస్త్రాలు అందజేశారు. పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమావతిపేట్ ప్రభుత్వ పాఠశాలకు కార్పెట్ల పంపిణీ

### - 'పే బ్యాక్ టు సొసైటీ' స్ఫూర్తితో ముందుకొచ్చిన శాస్త్రవేత్త డా. పి.ఎస్. శ్రీనివాస్



రాజేంద్రనగర్, జులై 02 ( వార్త వేదిక సూర్య ) : ప్రేమావతి పేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కింద మట్టిలో కూర్చోకుండా ఉండేం దుకు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఐఐఓఆర్ (డీఓఆర్) ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి.ఎస్. శ్రీనివాస్ కార్పెట్లను విరాళంగా అందజేశారు. తాము కూడా బాల్యంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే చదువుకున్నానని, అక్కడ ఎదురయ్యే కనీస వసతుల కొరత తనకు తెలుసని ఆయన పేర్కొన్నారు. సమాజానికి తిరిగి ఏదైనా చేయాలనే 'పే బ్యాక్ టు సొసైటీ' నినాదంతో, విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలనే సంకల్పంతో ఈ సాయం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మునీరా బేగం మాట్లాడుతూ... ఒక ఉన్నత హోదాలో ఉండి కూడా ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల ఇబ్బందులను గుర్తుపెట్టుకుని కార్పెట్లు అందజేయడం డాక్టర్ శ్రీనివాస్ గొప్ప మనసుకు నిదర్శనమని కొనియాడారు. ఆయనకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు డి. సరిత, జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్‌లో ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ

రాజేంద్రనగర్, జులై 02 ( వార్త వేదిక సూర్య ) : గుడిమల్కాపూర్‌లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా 86వ పోలింగ్ బూత్ పరిధిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంబటి శ్రీనివాస్, బీఎల్ఏ సతీష్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఓటర్లకు పత్రాల ప్రాముఖ్యతను వివరించి, వాటిని సక్రమంగా నింపి నిర్ణీత గడువులోగా సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి అర్హులైన ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని అన్నారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఈ ప్రక్రియలో ప్రజలు అధికారులు, బీఎల్ఏలకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
03, జులై 2026
సంపుటి : 2 సంచిక : 44
Follow:

# మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: వనంపల్లి జైపాల్ రెడ్డి



**రాజేంద్రనగర్, జులై 02 ( వార్త వేదిక సూర్య ) :**
మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ ఒ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి జైపాల్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం చైర్మన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్‌కు కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, 60 ఏళ్లు పూర్తయిన కార్మికుల కుటుంబాల్లోనూ ఒకరికి ఉపాధి అవకాశం ఇవ్వాలని కోరారు. 2016లో కార్మికుల సమ్మె అనంతరం ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు క్యాజువల్ లీవులు, పండుగ సెలవులు, మహిళా కార్మికులకు 120 రోజుల ప్రసూతి సెలవులు, అలాగే సబ్బులు, నూనెలు, యూనిఫాంలు, చెప్పులు తదితర సంక్షేమ సౌకర్యాలు ఇప్పటికీ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై స్పందించిన చైర్మన్ మైలారం లింబాద్రి, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ పరిధిలో అమలు చేయాల్సిన అన్ని సంక్షేమ చర్యలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి ఎండి ఉస్మాన్, జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు లంక శ్రీకాంత్, ఉల్లెందుల శ్రీను, అంతడుపుల అనిల్, లంక సంజీవ్, వాల్గోట్ నరేష్, డి. అశోక్, 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్, మైలారపు రాము తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.






## అన్నోజిగూడ జెడ్.పి.హెచ్.ఎస్‌లో మొక్కలు నాటిన విద్యార్థులు

**ఘట్కేసర్, జీబశ్రీఎ 02(వార్త వేదిక సూర్య )**
ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల సహకారంతో గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు (జి.హెచ్.ఎం.) శ్రీ టి. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో పర్యావరణ అవగాహనను పెంపొందించుకోవాలని అన్నారు. మొక్కలు నాటడాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థుల మరియు సిబ్బంది చురుకైన భాగస్వామ్యాన్ని అభినందించారు. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. పచ్చని, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ చెట్లను నాటి, పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నంబావి: జమ్ములమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు సర్వం సిద్ధం

**వార్తా వేదిక సూర్య దినపత్రిక --- జులై 2 కొల్లాపూర్**
చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్లో నూతనంగా నిర్మించిన జమ్ములమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలకు సర్వం సిద్ధమైంది.

జులై 3–5 వరకు 3రోజుల పాటు ఈ వేడుకలు వైభవంగా జరగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించనున్నారు. జీఖూ 5న ఉదయం 7:02 గంటలకు శుభముహూర్తంలో విగ్రహ, ప్రాణ ప్రతిష్ఠలు, పూర్ణాహుతి జరగనున్నాయి. భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## పెబ్బేరు: డిగ్రీ కళాశాల శాశ్వత భవన నిర్మాణం

**వార్తా వేదిక సూర్య దినపత్రిక --- జూలై 2 కొల్లాపూర్**



ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం లేకపోవడంతో విద్యార్థులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. 2017లో జాతీయ రహదారి పక్కన రవాణా శాఖ కార్యాలయం వెనుక 6 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. కానీ భవన నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభం కాలేదు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత భవనంలో 201 విద్యార్థులతో బీఏ, బీకాం కోర్సులతో మూడు గదుల్లో డిగ్రీ కళాశాల కొనసాగుతోంది.

## నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ అభివృద్ధిపై సమగ్ర సమీక్ష నిర్వహించిన బి.ఆర్.ఎస్.ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద



### చెరువుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులకు పలు కీలక ఆదేశాలు

**కుత్బుల్లాపూర్ జూలై 2 (వార్త వేదిక సూర్య)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా బి.ఆర్.ఎస్.ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద గారు ఈరోజు ప్రగతి నగర్‌లోని నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని చెరువుల అభివృద్ధి, సుందరీకరణతో పాటు వాటి పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా తుర్క చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పత్తికుంట చెరువు, మేడికుంట చెరువు, అంబీర్ చెరువు అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు.

అనంతరం సర్కిల్ పరిధిలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సీసీ రోడ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. కొత్త వీధి దీపాల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్ఠంగా చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.

అలాగే 2బీహెచ్‌కే గృహ సముదాయాల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ (ా×=) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రజల్లో అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను కోరారు.

నిజాంపేట సర్కిల్ అభివృద్ధికి సంబంధించిన ప్రతి పనిని నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద గారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో నిజాంపేట సర్కిల్ ఉప కమిషనర్ షబ్బీర్ అలీ, డిప్యూటీ తహశీల్దారు ఉమామహేశ్వర రెడ్డి, ఇరిగేషన్ డిఈ రూప్ లాల్, వీరారెడ్డి, ఎఈ రవి, ఇంజనీరింగ్ శాఖ, జలమండలి శాఖ అధికారులు మరియు నిజాంపేట కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సవాల్‌కు ప్రతిసవాల్..





### హరీష్‌రావు అరెస్ట్‌తో ఉద్రిక్తత
### సత్యాన్ని అడ్డుకోలేక అరెస్టుల అస్త్రం..
### కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ఫైర్

**రాజేంద్రనగర్, జులై 02 ( వార్త వేదిక సూర్య ) :**
కాంగ్రెస్ మంత్రులు చేసిన సవాల్‌కు ప్రతిసవాల్‌గా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఆధారాలతో నిరూపించేందుకు సిద్ధమైనప్పటికీ, ప్రభుత్వం పోలీసులను అడ్డుగా పెట్టి అరెస్టులకు పాల్పడిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనలో చేసిన లక్షల కోట్ల అప్పులు, మంత్రుల అవినీతిపై ఆధారాలతో గన్‌పార్క్ అమరవీరుల స్తూపం వద్ద వివరాలు వెల్లడిస్తానని హరీష్‌రావు ప్రకటించారు. అయితే తెలంగాణ భవన్ నుంచి బయలుదేరిన హరీష్‌రావుతో పాటు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, పి. సబితా ఇంద్రారెడ్డి, పి. కార్తీక్ రెడ్డి తదితరులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

దీనికి నిరసనగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని రోడ్డుపై బైఠాయించారు. "సవాల్ చేసిన దొంగ మంత్రులు ఎక్కడ?" అంటూ నినాదాలతో ప్రాంతమంతా మారుమోగించారు. ఈ ఆందోళనతో ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించగా, కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. భారీగా పోలీసులు మోహరించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ముఖిద్ చందా, డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, బండ రాజేష్ యాదవ్, ఉప్పల్ శీను, శివ, రాము నాయక్, ఋషి తదితరులు, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో వీసా మోసం కలకలం..
### నకిలీ వీసాలతో మస్కట్‌కు వెళ్లేందుకు యత్నించిన 20 మంది మహిళల అరెస్ట్

**రాజేంద్రనగర్, జులై 02 ( వార్త వేదిక సూర్య ) :**




హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ వీసా మోసం వెలుగుచూసింది. ఆంధ్ర ప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 20 మంది మహిళలు నకిలీ వీసాలతో ఒమన్‌లోని మస్కట్‌కు వెళ్లేందుకు ప్రయత్నించగా, ఇమ్మిగ్రేషన్ అధికారులు గురువారం వారిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.ఒమన్ ఎయిర్వేస్ విమానంలో ప్రయాణించేందుకు వచ్చిన మహిళలు సమర్పించిన వీసాలను తనిఖీ చేసిన ఇమ్మిగ్రేషన్ అధికారులు అవి నకిలీవని నిర్ధారించారు. అనంతరం వారిని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ క్రైమ్ ఔట్‌పోస్ట్ పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో బాధిత మహిళలు ఉపాధి కోసం విదేశాలకు వెళ్లాలని ఒక ట్రావెల్ ఏజెంట్‌ను ఆశ్రయించామని, అసలు వీసాల పేరుతో భారీ మొత్తంలో డబ్బులు తీసుకుని నకిలీ వీసాలు ఇచ్చి మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వీసాలు నకిలీవని తెలియదని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, మహిళలను మోసం చేసిన ఏజెంట్‌తో పాటు అతడి వెనుక ఉన్న ముఠాపై దర్యాప్తు ముమ్మరం చేశారు. విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు సూచించారు.

## బార్బీ క్యూ నేషన్‌లో భోజనం చేసిన ఇద్దరికి ఫుడ్ పాయిజన్..
### ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**రాజేంద్రనగర్, జులై 02 ( వార్త వేదిక సూర్య ) :**







అత్తాపూర్ పరిధిలోని బార్బీ క్యూ నేషన్ రెస్టారెంట్‌లో భోజనం చేసిన ఇద్దరు వ్యక్తులు ఫుడ్ పాయిజన్‌కు గురికావడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు రంగంలోకి దిగారు. బాధితుల ఫిర్యాదు మేరకు గురువారం అత్తాపూర్ ఫుడ్ ఇన్స్పెక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ బృందం రెస్టారెంట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు .తనిఖీల సందర్భంగా రోజుల తరబడి నిల్వ ఉంచిన మాంసాన్ని అధికారులు గుర్తించారు. వంటశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు ఆహార పదార్థాల నిల్వలో నిబంధనలు పాటించలేదని అధికారులు గుర్తించారు.ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ సౌమ్య మాట్లాడుతూ, ఆహార భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని హోటల్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. కుళ్లిన మాంసం, నాణ్యతలేని ఆహార పదార్థాలను నిల్వ చేసినా లేదా వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యంతో రాజీ పడే వారికి ఎలాంటి ఉపశమనం ఉండదని, ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## పాలమూరు యూనివర్సిటీ వేదికగా ఫీజు రియంబర్స్మెంట్ సాధన దీక్ష

**మహబూబ్ నగర్ జులై 2 (వార్తా వేదిక సూర్య ) :**




మహబూబ్ నగర్ జిల్లాలో బీసీ సంఘం పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు తాయాప్ప ఆధ్వర్యంలో జరిగన ఈ యొక్క కార్యక్రమానికి వివిధ విద్యార్థి సంఘాలు ఎమ్మెస్ ఎఫ్ బంజారా సంఘం స్వేరో ఎస్ఎఫ్ఐ దళిత మరియు గిరిజన మైనారిటీ సంఘాలు టిఆర్ఎస్వి విద్యార్థి ప్రతినిధులు పాల్గొని ఈ యొక్క ఫీజు రియంబర్స్మెంట్ సాధన దీక్షను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.

పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్ నరేందర్ ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ 9000 కోట్ల ప్రభుత్వం వెంటనే విడుదల చేసి బడుగు బలహీన వర్గాల అయినటువంటి విద్యార్థు ఎస్సీ బీసీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని అన్నారు.

ప్రభుత్వం ఏర్పాటు అయింది అంటే దానికి ముఖ్య కారణం విద్యార్థి నాయకులు గత ప్రభుత్వాలు చేసిన తప్పులను విద్యార్థి సంఘాలు ప్రశ్నించి వారిని ప్రభుత్వాన్ని పడగొట్టి విద్యార్థి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ విజయానికి పునాదులు వేసి వారిని అఖండ మెజారిటీతో గెలిపించారు కనుక ఈ విషయం దృష్టిలో ఉంచుకొని ఎస్సీ ఎస్టీ బీసీలు మైనారిటీ పేద విద్యార్థులకు రావాల్సినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ కింద ?9,000 వెంటనే విడుదల చేయాలి విడుదల చేయని విద్యార్థి పక్షాన కోరుతూ న్నాము అదేవిధంగా ఈ యొక్క సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మా యొక్క విద్యార్థి సంఘాల ద్వారా డిమాండ్ చేస్తున్నాం

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షు లు సత్యం గారు బీసీ సంఘం ఉపాధ్యక్షులు జయంతి గారు, బుగ్గన్న , రిటైర్ డిఈఓ విజయ్ పియు నాన్ టిచింగ్ అధ్యక్షులురమ్ మోహన్, ఎస్సీ ,ఎస్టీ సేల్ కుమారస్వామి,సాగర్, పాలమూరు యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ పోలే నరేందర్, బంజారా సంఘం రాష్ట్ర నాయకులు సాయి అభినవ్,స్వేరో అధ్యక్షులు పవన్, ఎస్ఎఫ్ఐ నాయకులు శేఖర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో భూ పోరాటం

**బోడుప్పల్ జూలై 2 (వార్త వేదిక సూర్య)**
తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు 250

గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచిన కాలయాపన చేస్తుందని బోడుప్పల్లో ఉన్న ప్రభుత్వ భూమిని ఉద్యమకారులకు పంచుతామని ప్రభుత్వ భూమిలో టిఆర్ఎస్ పార్టీ మరియు ఉద్యమకారుల ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించడం జరిగింది.

ఈ ప్రభుత్వ భూమిలో ముందుగా బొడ్రాయి ఏర్పాటు చేసి బోనాలు ఎత్తి కవిత గారు ఈ స్థలం ఇకనుండి ఉద్యమకారులది అని ఈ స్థలానికి ఉద్యమకారుల కాలనీ అని పేరు పెట్టడం జరిగింది.

పోలీసులు ముందస్తు సమాచారంతో కవిత గారు రాకముందే ఆ స్థలంలో ఉన్న వందలాది మంది ఉద్యమకారులను పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయడం జరిగింది కవిత గారు వచ్చిన తర్వాత పోలీసులకు ఉద్యమకారులకు మరియు పార్టీ కార్యకర్తలకు తోపులాటలు జరగడంతో కవిత గారితో పాటు చాలామంది ఉద్యమకారులకు గాయాలు కావడం జరిగింది. ఈ గాయాలతో కొంతమందిని హాస్పిటల్ కి తరలించారు. కవిత గారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది కవిత గారు మాట్లాడుతూ ఎప్పటికైనా ఆ భూమి ఉద్యమకారులది అని ఇచ్చిన హామీని అమలు చేయమంటే అక్రమ అరెస్టు చేసి బోడుప్పల్ లో ఉద్యమకారుల రక్తం చిందించారు. కాబట్టి ఇకనుండి కాంగ్రెస్ పార్టీకి కౌంట్ డౌన్ మొదలు అయిందని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని ఈ కేకే కమిటీ కాలయాపన కోసం వేసిన కమిటీగా భావిస్తూ ఇకనుండి రాష్ట్రవ్యాప్తంగా భూ పోరాటం చేస్తామని తెలపడం జరిగింది.






ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మాదాసు శ్రీనివాస్, సామ అంజిరెడ్డి. శివశంకర్, మల్లారు అనిల్ ,కుమార్ రామగిరి ప్రకాష్ భోగి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

Follow:

శుక్రవారం
03, జులై 2026
సంపుటి : 2 సంచిక : 44

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

GENERAL NEWS
యాదాద్రి భువనగిరి
https://epaper.vaarthavedikasurya.com







## కొత్తకోట: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం

వార్తా వేదిక సూర్య దినపత్రిక ---కొల్లాపూర్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కొత్తకోట మండలాల అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై నిర్మాణం ప్రారంభం కాని ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేయించి పనులు ప్రారంభించాను అన్నారు.

## అమరచింత: చేనేత ఎన్నికలకు మొదటి రోజు


వార్తా వేదిక సూర్య దినపత్రిక ---కొల్లాపూర్



అమరచింత చేనేత సహకార సంఘం ఎన్నికలకు నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటిరోజు ఎవరు కూడా నామినేషన్ వేయలేదని ఎన్నికల అధికారి ప్రసాద్ రావు గురువారం తెలిపారు. నేటి నుంచి నామినేషన్లు స్వీకరించేందుకు ఎన్నికల అధికారి సాయంత్రం ఐదు గంటల వరకు వేచి చూసిన ఒకరు కూడా రాలేదు. నేటి నుంచి నాలుగవ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తామని ఎన్నికల అధికారి తెలిపారు.

## వీపనగండ్ల: సర్ కార్యక్రమంపై అవగాహన

వార్తా వేదిక సూర్య దినపత్రిక ---కొల్లాపూర్



వీపనగండ్ల మండల కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో 'ఎస్ఐఆర్' (ప్రత్యేక ఇంటెన్సివ్-2026) ప్రోగ్రాం గురువారం ఉత్సాహంగా సాగింది. ఇందులో భాగంగా బీఎల్ఏలు మహేశ్వరి, సువర్ణ, శివ, రాజశేఖర్, ప్రవీణ్ గౌడ్లతో పాటు బీఆర్ఎస్ బీఎన్ఏ జొల్లు నారాయణ ఓటర్ల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించారు. అనంతరం ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి, అర్హులంతా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసు కోవాలని కోరారు.

## ఎస్ ఐ ఆర్ పత్రాలు పంపిణి విషయంలో నిర్లక్ష్యం వీడాలి

### అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, జులై 02 (వార్త వేదిక సూర్య) :



ఎస్ ఐ ఆర్ సర్వే సందర్భంగా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని ఓటర్లకు సహాయ సహకారాలు అందించి వారి ఓట్లు రద్దు కాకుండా చూడాలని కూకట్ పల్లి శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు సూచించారు. ఎస్ ఐ ఆర్ లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా బి ఎల్ వో లు ఎవరు మా వద్దకు రాలేదు అని స్థానిక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు జడ్.సి. కి ఫోన్ చేసి ఎస్ ఐ ఆర్ పత్రాలు పంపిణి విషయంలో నిర్లక్ష్యం వీడాలని ఆదేశించారు. బి ఎల్ వో ల తో పాటు స్థానిక బి ఎల్ ఏ లు తో కూడా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని అర్హులైన ఓటర్లకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఒక్క ఓటు కూడా తొలగించడానికి వీల్లేదని, ఏవైనా ఇబ్బందులు సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం తో పాటు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమలో బి.ఆర్.ఎస్.పార్టీ మెంబర్ షిప్ ఇంచార్జి గజ్జల నగేష్, మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏవీబీ పురం ప్రజల సమస్యలపై జనసేన పోరాటం



### రోడ్ నంబర్-11లో డ్రైనేజీ, మంచినీటి లైన్ ఏర్పాటు చేయాలని అధికారులకు వినతి జనసేన పార్టీ కాంటెస్టెడ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, జూలై 02 (వార్త వేదిక సూర్య) :

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఏవీబీ పురం కాలనీలో ప్రాథమిక వసతుల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రోడ్ నంబర్-11లో నివసిస్తున్న వందకు పైగా కుటుంబాలకు ఇప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి పైప్‌లైన్ లేకపోవడంతో నిత్యజీవితం కష్టసాధ్యంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ నాయకత్వంలో కాలనీవాసులు మరోసారి అధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కాంటెస్టెడ్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ సూచనల మేరకు, ఏవీబీ పురం కాలనీ అధ్యక్షుడు సీమాద్రి, జనసేన నాయకులు, కాలనీ ప్రతినిధులు కలిసి భారత్‌నగర్‌లోని వాటర్ వర్క్స్ శాఖ కార్యాలయానికి వెళ్లి సంబంధిత మేనేజర్ సయ్యద్ అబ్దుల్ జాకేను కలిశారు. ఈ సందర్భంగా రోడ్ నంబర్-11లో నివసిస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా తెలియజేస్తూ, వెంటనే డ్రైనేజీ వ్యవస్థతో పాటు మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రంలో, కాలనీలో దాదాపు వంద కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా కనీస మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నాయని, డ్రైనేజీ లేకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన, దోమల బెడద పెరుగుతోందని, అలాగే మంచినీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు అత్యవసరంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ స్వయంగా ఏవీబీ పురం రోడ్ నంబర్-11ను సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి, బాధిత కుటుంబాలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటుకు అవసరమైన చర్యలను త్వరితగతిన ప్రారంభించి, సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అధికారులు వెంటనే స్పందించి కాలనీకి వచ్చి పరిస్థితులను పరిశీలించడం పట్ల జనసేన నాయకులు, స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను సానుకూలంగా స్వీకరించి పరిష్కారానికి ముందుకు వచ్చిన వాటర్ వర్క్స్ అధికారులకు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, కాలనీ అధ్యక్షుడు సీమాద్రి, స్థానిక ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందించడం ప్రభుత్వాల బాధ్యత అని, ఏవీబీ పురం ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ సమస్యలు ఇకపై ఆలస్యం కాకుండా పరిష్కారం కావాలని కోరారు. అవసరమైతే ప్రజల తరపున మరింతగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, టి. ప్రసాద్, దుర్యోధన, మోహన్‌రావుతో పాటు కాలనీవాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజలు కూడా అధికారుల హామీతో త్వరలోనే తమ కాలనీలో డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాలాజీ స్వర్ణపురి కాలనీలో విస్తృతంగా సర్ వెరిఫికేషన్



### ప్రజలు సహకరించాలని మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పిలుపు

కూకట్ పల్లి, జూలై 02 (వార్త వేదిక సూర్య) :

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియను మరింత పారదర్శకంగా, తప్పులులేని విధంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఉమ్మడి మూసాపేట్ డివిజన్ పరిధిలోని బాలాజీ స్వర్ణపురి కాలనీలో గురువారం ప్రత్యేక వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ స్వయంగా పాల్గొని, బూత్ లెవల్ ఆఫీసర్లు, బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి అర్హుడి పేరు నమోదయ్యేలా అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తూము శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ వెరిఫికేషన్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. ఇంటింటికీ వస్తున్న బీఎల్ఓలకు సరైన వివరాలు, అవసరమైన పత్రాలు అందించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనల మేరకు నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా అధికారులు, పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ వర్షిని, మాజీ ప్రధాన కార్యదర్శి తిరుపతి, రాజ్ కుమార్ గౌడ్, సత్యనారాయణతో పాటు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, బీఎల్ఓ లు, బీఎల్ఏలు పాల్గొని వెరిఫికేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. ప్రజలందరూ ఓటరు జాబితా వెరిఫికేషన్‌ను నిర్లక్ష్యం చేయకుండా, తమ వివరాలను ఒకసారి పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని నిర్వాహకులు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వారు స్పష్టం చేశారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వ భావాలను పెంపొందిస్తాయి

### దేవాలయాలు సమాజంలో ఐక్యత, భక్తి భావం సాంస్కృతిక విలువలను పెంపొందించే ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలుస్తాయి : తెలంగాణ రాష్ట్ర పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

కూకట్ పల్లి, జూలై 02 (వార్త వేదిక సూర్య) :

బోరబండలో శివాజి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కినాపురం లక్ష్మణ్ గౌడ్ ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ నూతన దేవాలయ యంత్ర విగ్రహ సింహ వాహన శిఖర ప్రతిష్ట మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధులుగా హాజరై స్థానిక నాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, వేద పండితులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ని డా. సత్యం శ్రీరంగం ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి, సత్సంకల్పాలు కలిగిస్తాయని, ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.



అమ్మవారి దీవెనలు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. హైదరాబాద్ లో నెల రోజుల పాటు జరిగే ఆషాఢ బోనాల ఉత్సవాలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించి, వారి సేవా భావాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, డివిజన్ ల అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, విఠల్ రెడ్డి, నరసింహా యాదవ్, కనకయ్య, లక్ష్మీనారాయణ, సుంకన్న, మస్తాన్ రెడ్డి, భారతమ్మ, కలికోట శంకర్, రాజేష్ గౌడ్, పల్లపు వేణు, చోట మొయిజ్, అహ్మద్ వాజీద్ పాషా, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లుతో ప్రజల సంతోషం

### ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్నా ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి నగర మేయర్ గుమ్మల మమత

మహబూబ్ నగర్ జులై 2 (వార్తా వేదిక సూర్య ) :

మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ఎదిరలో గురువారం నాడు రెండు నూతన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి మరియు నగర మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి విచ్చేసి,తమ చేతుల మీదుగా నూతన గృహాలను ప్రారంభించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలు సొంతఇంటి కళ నిరవేర్చినదుకు ఆనందం వెక్తం చేసారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను అందించి, వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు

?ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లలిత భానుచందర్ ,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గొట్టిముక్కల పద్మారావు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

కూకట్‌పల్లి, జులై 02 (వార్త వేదిక సూర్య) :



దివంగత రాజకీయ నేత గొట్టిముక్కల పద్మారావు దశదిన కార్యక్రమం గురువారం వివేకానంద నగర్ కాలనీలోని ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. పద్మారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పరంగా ఉద్యమ సమయంలో ఆయన చేసిన సేవలను రమేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

కుత్బుల్లాపూర్, జూలై 02 (వార్త వేదిక సూర్య)



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజీపురి కాలనీలో పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. తెలంగాణ సాంప్రదాయంలో ముఖ్యంగా హైదరాబాద్ సంస్కృతిలో బోనాల ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని అన్నారు. భగవంతుని పూజించడం వలన క్రమశిక్షణ తో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. బోనాల ఉత్సవాలకు ఆలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన కమిటీ సభ్యులకు మరోసారి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు. అరుణ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ గుప్తా, శ్రీనివాస్, బాలు, శ్రీకాంత్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బాబు, భాస్కర్, సునీల్ రెడ్డి, సంపత్ రెడ్డి, బసవేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలి

### బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్

సికింద్రాబాద్ ,జూలై 02 (వార్త వేదిక సూర్య) :



ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పలు చోట్ల జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా బిఎల్ఓ అఖిల తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బిఎల్ఓలకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తగా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

www.vaarthavedhikasurya.com
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
03, జులై 2026
సంపుటి : 2 సంచిక : 44
Follow:



## ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

### బీసీ సంఘం యూనివర్సిటీ అధ్యక్షులు, నల్గొండ జిల్లా స్టూడెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాగర్ల కరుణాకర్ యాదవ్

నల్లగొండ బ్యూరో, జులై 2 (వార్తా వేదిక సూర్య )

పాత పద్ధతిలోనే ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయాలని, ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ,గురువారం నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం యూనివర్సిటీ అధ్యక్షులు, నల్గొండ జిల్లా స్టూడెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాగర్ల కరుణాకర్ యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 2.5 సంవత్సరాలు అయ్యింది. ఇప్పటివరకు మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టినా 14 లక్షల మంది పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు రావాల్సిన రూ.7 వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయలేదన్నారు. పాత పద్ధతిలోనే ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయకపోతే మరొకసారి ఈ నెల 15 న రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నల్ల మధు యాదవ్, నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు చుక్కల చరణ్ తేజ ఎన్జీ కాలేజ్ ప్రెసిడెంట్ నాగరాజ్ నాయకులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్గొండ జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు మాదాని విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో యూరియా పంపిణీ ని ప్రారంభించిన చైర్మన్ చెరుపల్లి ఆంజనేయులు

గట్టుప్పల.జులై2.వార్త వేదిక సూర్య




:రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో యూరియా పంపిణీ ని తెరటపల్లి గోదాం నందు ప్రారంభించారు. అనంతరం చైర్మన్ చేరుపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ యూరియా బుక్ చేసుకున్న రైతులందరూ సీరియల్ పద్ధతిలో యూరియా తీసుకోవాల్సిందిగా కోరారు మునుగోడు అభివృద్ధి ప్రదాత మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో తొందరలో గట్టుప్పల్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయబోతున్నామని రైతులకు తెలిపారు.

కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు అచ్చన శ్రీనివాసు, బాణావత్ గాన్సీరామ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోదుగు బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమల్ల శ్రీశైలం గౌడ్, మాజీ జెడ్పిటిసి నామన గోపాల్, గట్టుప్పల్ సర్పంచ్ నామని జగన్నాథం, తేరేపల్లి సర్పంచ్ సింగం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు నామని శివరాం, మాధగాని సత్తయ్య , పెద్ద ఎత్తున రైతులు మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎరుకల పార్వతి వెంకటేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జులై 2 ( వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ మండలం, గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ శ్రీమతి ఎరుకల పార్వతి వెంకటేష్ గౌడ్ గార్ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గారు మాట్లాడుతూ, కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రజాప్రతినిధులు సమాజ అభివృద్ధికి మరింత బాధ్యతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు

ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల మాజీ ఎంపీటీసీ జటావత్ లక్ష్మీపతి నాయక్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ దేవరకొండ మండల అధ్యక్షులు ముకురోజు రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేపా జగత్ రెడ్డి, ఈదుల నర్సిరెడ్డి, చాట్ల శ్రీను, ఎరుకల సత్యనారాయణ, ఎల్లంకి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## హరీష్ రావు నోరు అదుపులో పెట్టుకో..

### లేకపోతే భౌతిక దాడులకు దిగుతాం : ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

తెలంగాణస్టేట్ బ్యూరో, జులై 2, వార్త వేదిక సూర్య.



మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, ఆధారాలు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, గురుకుల శాఖ మంత్రులపై చేస్తున్న ఆరోపణలను వెంటనే ఉప సంహరించుకోవాలని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తీవ్ర హెచ్చరిక చేశారు. గురుకులాల్లో రూ.2,000 కోట్ల అవినీతి జరిగిందంటూ హరీష్ రావు చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోషల్ వెల్ఫేర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనారిటీ వెల్ఫేర్ మంత్రి అజారుద్దీన్‌లపై హరీష్ రావు చేస్తున్న నిరాధార ఆరోపణలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో అవినీతి జరిగిందని చెబుతున్న హరీష్ రావును గన్‌పార్క్ వద్ద బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరినట్లు గుర్తు చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వేచి చూసినా హరీష్ రావు, కేటీఆర్ ఎవరూ రాలేదని ఎద్దేవా చేశారు. నిజంగా దమ్ముంటే ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీకి వచ్చి విద్యార్థుల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు.

1200 మంది విద్యార్థుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. అలాంటి ఉస్మానియా గడ్డపై బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి, మంత్రులు ఒక్కసారి కూడా అడుగుపెట్టలేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల లోపే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ భీమ్రావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయల అవినీతి, కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. ఆ పాలనలో సొంత పార్టీ నాయకులకు మాత్రమే లబ్ధి చేకూరిందని, సామాన్య ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని విమర్శించారు.

హరీష్ రావు సొంత కుటుంబానికి చెందిన కల్వకుంట్ల కవితే గతంలో ఆయనపై అవినీతి ఆరోపణలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు ప్రజాపాలనపై నిరాధార ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఇలాంటి ఆరోపణలను ప్రజలు సహించరని, ప్రజా వ్యతిరేక చర్యలకు తగిన సమాధానం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దరువు రమేష్, యుగేందర్, రాజేందర్, కొమ్ము స్వామి, కొమ్ము సురేష్, బాబు, అరుణ్, రాజు, శ్రీనివాస్, రవి, చరణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సిని వెంటనే ప్రకటించాలి



నల్లగొండ బ్యూరో, జులై 2 (వార్తా వేదిక సూర్య )




తెలంగాణ రాష్ట్రంలో పిఆర్సి గడువు ముగిసి మూడు సంవత్సరాలు గడుస్తున్న, ఇప్పటివరకు కూడా పి ఆర్ సి అమలకు నోచుకోలేదని, గత నెల రోజుల క్రితం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారం రోజుల్లో పిఆర్సి కమిటీ నుండి నివేదిక ను తెప్పించుకుంటాము అని చెప్పి, ఇప్పటివరకు కూడా కనీసం పిఆర్సి నివేదికను కూడా తెప్పించుకోలేదని, ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులపై దయ తలిచి పిఆర్సి నివేదికను తెప్పించుకొని, ఒక మంచి పి ఆర్ సి ని ప్రకటించాలని, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండల కేంద్రంలోని పి ఆర్ టి యు కట్టంగూరు మండల శాఖ ఆధ్వర్యంలో కట్టంగూర్ హైస్కూల్ లో నిర్వహించిన పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుంకరి భిక్షం గౌడ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల కు పి ఆర్ టి యు సభ్యత్వాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చిన మాట ప్రకారం వారి బకాయిలను చెల్లిస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో ఇల్లు ఇల్లు తిరిగి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచారని, ప్రాథమిక పాఠశాల లలో సింగిల్ టీచర్ విధానానికి స్వస్తి పలికి, 20 మంది లోపు విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాల లో ఇద్దరు ఉపాధ్యాయులను కచ్చితంగా నియమించి, పాఠశాల లలో మౌలిక వసతులను కల్పించి, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు మంచి నమ్మకాన్ని కలిగిస్తూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు కట్టంగూరు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి వెంకటరమణ, చింతకాయల పుల్లయ్య మాజీ అధ్యక్షులు నీల కనకయ్య, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సమ్మెటి తిరుమలేష్, విట్టల్ కుమార్, చిన్ని శ్రీనివాస్, జిల్లా బాధ్యులు రామ్ కోటి, సముద్రాల నారాయణ, శ్రీనివాస్, గిరిధర చారి, రవికుమార్, యుగేందర్, వెంకట్ రెడ్డి, శేఖర్, రాజశేఖర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

### -అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
### -ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
### -బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ జూలై 2( వార్త వేదిక సూర్య):-



ప్రవేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో జరిగిన బిఆర్ఎస్వీ సమావేశం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నిచర్, డిజిటల్ విద్యా సదుపాయాలు వంటి మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ కావటి వెంకటేష్, పిల్లి పరమేష్, పంది హరికృష్ణ,లింగం,అనిల్,రవి తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు

దేవరకొండ జూలై 2 (వార్త వేదిక సూర్య ):-

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. అధ్యక్షుడు ఎన్ వి టి ఎస్ ఐ నారాయణరెడ్డి సభ్యులతో కలిసి డాక్టర్స్ అందరిని శాలువాలతో సత్కరించి పూల మొక్కలు అందజేసినారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే భగవంతుని రూపంలో డాక్టర్స్ పునర్ జన్మని ఇస్తారు అని ప్రాణాలను కాపాడటమే కాకుండా ప్రజల్లో ఆరోగ్య స్పృహను పెంపొందించడంలో వైద్యుల పాత్ర అసమానమైనది. వైద్యులు సాధారణ ప్రజల్లో ఉండే అనారోగ్యాలు, మధుమేహం మరియు ఒత్తిడి వంటి సమస్యలపై అపోహలను తొలగించి, ప్రామాణిక వైద్య సలహాలను పాటించాలని సూచిస్తారు. ఈ దినోత్సవం సందర్భంగా మీ పరిసరాల్లోని లేదా మీకు సేవలు అందించిన డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేయాలని అన్నారు. సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్ మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.

డాక్టర్స్ చేస్తున్న సేవలను గుర్తించి ప్రతి సంవత్సరం డాక్టర్స్ డే నాడు వారిని సత్కరించడం అభినందనీయమని అని ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ కోశాధికారి కృష్ణ కిషోర్ ఏటీఓ ప్రసన్న భాస్కర్ రెడ్డి కౌన్సిలర్ ముత్యాల రవి వంగూరు వెంకటేశ్వర్లు సన్నీ తాళ్ల సురేష్ ఏఐఎస్ఎఫ్ వల్ల మల్ల ఆంజనేయులు కౌన్సిలర్ సాయి చంద్ర గౌడ్ కౌన్సిలర్ పొట్ట మధు కరాటే మాస్టర్ గోపి 108 రాంబాబు కానిస్టేబుల్ అనుష ఐజాక్ నాగరాజు నరేష్ రాము విజయ్ జమీర్ క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు




## కల్వకుంట్ల కవిత ఖబర్దార్- దళితుల జోలికొస్తే బాగుండదు.

### మీ సొంత లాభం కోసం దళితులపై కుట్ర తగదు.
### బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులు కనిపించలేదా..?
### ఉద్యమకారుల ముసుగులో కవిత డ్రామాలు సహించం.
### కల్వకుంట్ల కవితకు నత్తి మైసయ్య హెచ్చరిక.

తెలంగాణస్టేట్ బ్యూరో, జులై 2, వార్త వేదిక సూర్య.



టిఆర్ఎస్ పార్టీ కవిత కి దళితుల భూమి కోసం ఏం తెలుసు అని బోడుప్పల్ కి వచ్చినారు. టిఆర్ఎస్ పార్టీ కవితమ్మ మాకు ఒక ఎకరానికి 600 గజాలు ఇస్తానని ప్రభుత్వం ఇప్పటిదాకా ప్రకటించలేదు...భూమి ఇంకా ఇవ్వలేదు... మీరు ఎనక ముందు చేసుకోకుండా దళితుల భూమిపై పడడం సమంజసం కాదు మీకు ఇన్ఫర్మేషన్ ఇచ్చేవాళ్ళు రాంగ్ ఇన్ఫర్మేషన్ ఇచ్చారు మాకు క్లియర్ అయిన తర్వాత మీరు ప్రభుత్వం కొట్లాడుకొండి అంతేగాని దళితుల జోలికి వస్తే బాగుండదని హెచ్చరిస్తున్నాము. ఇకనైనా ఎనుక ముందు తెలుసుకొని పార్టీని నడుపుకోండి అంతేగాని మీ పబ్బం గడపటం కోసం ప్రజలను ఆగం చేయకండి. బిఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు మీరు ఎమ్మెల్సీగా లేరా? అప్పుడు ఉద్యమకారులు గుర్తుకు రాలేదా? ఈరోజు ఉద్యమకారులను పట్టించుకోని మీరు. నీ సొంత లాభం కోసం పార్టీ పెట్టి, ఉద్యమకారుల తప్పుదోవ పట్టిస్తూ తెలంగాణ ప్రజలను ముఖ్యంగా దళితులను ఆగం చేస్తున్నారు, తెలంగాణ ఉద్యమంలో బోడుప్పల్ ఒక చరిత్ర సృష్టించింది, ఉద్యమకారులను, తెలంగాణ ప్రజలను మోసం చేయడం మీకు మీ.. కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య కదా! ఇప్పటికైనా తన తప్పు తెలుసుకుని కల్వకుంట్ల కవిత బేషరతుగా బోడుప్పల్ దళితులకు క్షమాపణ చెప్పాలి.. ఖబర్దార్ కవిత దళితుల భూమి జోలికొస్తే మీ పార్టీ కనుమరుగు కాక తప్పదని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం తరపున హెచ్చరిస్తున్నాం.

## దేవరకొండ ఎం ఈ ఓ మాత్రు నాయక్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూలై 2 (వార్తా వేదిక సూర్య):-



దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్లో జరిగిన దేవరకొండ మండల ఎం ఈ ఓ మాత్రు నాయక్ గారి కుమార్తె వివాహ వేడుకకు హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

దేవరకొండ జూలై 2 ( వార్త వేదిక సూర్య):-





నేడు చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామానికీ చెందిన కాలే అంజలి విష్ణు గార్లకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని యజమానులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ సభ్యులుడ పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో ఇప్ప తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, వెంకులు, శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు

Follow:
శుక్రవారం జులై 3, 2026
సంపుటి : 2, సంచిక : 44
www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENERAL NEWS
యాదాద్రి భువనగిరి
https://epaper.vaarthavedikasurya.com


# కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం





**మోత్కూరు, జూలై 02 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ 4వ, వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. యాదగిరిగుట్ట రిటైర్డ్ ప్రధానార్చకులు కారంపూడి నర్సింహచార్యులు ఆధ్వర్యంలో అరుణ్ కుమారాచార్యులు నేతృత్వంలో ని అర్చక బృందం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణోత్సవానికి ముందుగా అవాహిత దేవతల హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత ఎగమాటి రాంరెడ్డి అరుణ దంపతులు,స్థల దాత సూరం రమాదేవి సోమిరెడ్డి,శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు సోలిపురం చంద్రారెడ్డి, అధ్యక్షులు ముప్ప వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండా మల్లేశం, కోశాధికారి అమనగంటి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏలే ఉప్పలయ్య, దామెర స్వాతి సోమయ్య,సహాయ కార్యదర్శి ముప్ప తిరుమల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, కౌన్సిలర్ గనగాని శైలజ, బారాస జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆలయ కమిటీ ప్రతినిధులు మొగుల్లపల్లి సోమయ్య,గుండా బాలాజీ,ఫైళ్ల పుష్పలత సోమిరెడ్డి, మర్రి జయశ్రీ,సత్యవతి, గద్దమీది రమేష్,గట్టు వెంకటేశ్వరరావు, బుద్ది వెంటేశ్వర్ రావు, గనగాని నర్సయ్య,సోమిరెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# స్నేహితురాలికి అండగా నిలిచిన బాల్య స్నేహితులు



**మోత్కూరు, జూలై 02 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005బిబి2006 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన చిల్ల వసంత భర్త శ్రీను ఇటీవల ఆకాల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆ బ్యాచ్ పదవ తరగతి స్నేహితులు చిల్ల వసంత అత్తగారి ఊరైన నార్కెట్ పల్లి మండలం తొండ్లాయిలో ఆమెకు రూ..20000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆపదలో ఉన్న స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన స్నేహితులను ఆ గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు ఎడ్ల యాకు, బీసు వెంకటేష్, అద్దంకి రమేష్, కడమంచి ధనంజయ్, కందుల కవిత, ఎండి మలాన్ బి పాల్గొన్నారు.

# చేనేత డైరెక్టర్ల స్థానాలకు 21 నామినేషన్ దాఖలాలు



**మోత్కూరు, జూలై 02 ( వార్త వేదిక సూర్య):** జూలై 10న జరిగే చేనేత ఎన్నికల ప్రక్రియలో భాగంగా మోత్కూరు చేనేత సహకార సంఘం భవనంలో 9 మంది డైరెక్టర్ల స్థానాలకు 21 మంది నామినేషన్ వేసినట్లు ఎన్నికల అధికారి సయ్యద్ సుజాత్ అలీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 9 మంది డైరెక్టర్ల స్థానాలలో రెండు మహిళ స్థానాలు కేటాయించినట్లు చెప్పారు. 7 మంది జనరల్ స్థానాలకు 17 మంది, 2 మహిళ స్థానాలకు నలుగురు నామినేషన్ వేసినట్లు తెలిపారు.

# విబిజి రాంజీ బిల్లు ను రద్దు చేయాలి



**మోత్కూరు, జూలై 02 ( వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన వి.బి.జి. రాంజీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక భువనగిరి డివిజన్ ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి కేంద్ర. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు మండల కేంద్రంలో వి.బి.జి రాంజీ బిల్లును రద్దు చేసి పాత పద్ధతిలో కొనసాగించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ వి.బి.జి.జిరామ్ జి పథకం వికలాంగులకు ఉపాధి దెబ్బతీసే విధంగా ఉందన్నారు. ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు 800 రూపాయలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహిళ మండల అధ్యక్షురాలు వస్తువుల మంజుల, లక్ష్మి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేస్తే వదవులు వరిస్తాయి

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి**



**మొయినాబాద్ జులై జూలై (వార్తా వేదిక సూర్య ) :** కష్టపడి పార్టీలో వని చేసిన వారికి ఎన్నటికైనా ఫలితం దక్కుతుందని వదువులు వరిస్తాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నగర్ మాధవరెడ్డి పేర్కొన్నారు. గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మ హేష్ కుమార్ గౌడ్ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని నియమిస్తు ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా నూతన కమిటీలో శ్రీరామ్ నగర్ గ్రామానికి చెందిన మాధవరెడ్డి పేరు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను ఎన్నుకోని నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు నర్సింహ్మరెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో దాదాపు 40 సంవత్సరాలుగా ఒకే పార్టీలో వని చేస్తున్నట్లు తెలిపారు. మొదట విద్యాకమిటీ వార్డు మెంబర్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఎంపిటీసీగా, మండల ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులుగా వివిధ పదవులు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షుడు ప్రకటించిన జిల్లా కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తానని తెలిపారు.

# వనం జనార్ధన్ - నిర్మలను సన్మానించిన గురుస్వాములు



**వలిగొండ: జులై 2 ( వార్తావేదిక సూర్య ) :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం శ్రీ హరి హర పుత్ర దేవాలయం స్వాములు గోపాల్ గురుస్వామి వీరభద్ర స్వామి ఇతర గురు స్వాములు గురువారం వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు వనం జనార్ధన్ - నిర్మల ను మర్యాద పూర్వకముగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో స్వాములను అయ్యప్ప సన్నిధానం లోకి నడిపించిన స్వామి వనం జనార్ధన్ అని అన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకే జిల్లా మహాసభ !

**- భారీ ఎత్తున నిర్వహణకు కమిటీల ఏర్పాటు**

**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య జూన్ 2:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా మహాసభను ఈనెల 9వ తేదీన భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే పైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ తెలిపారు. మహాసభ ఏర్పాట్లకు సంబంధించి గురువారం సంగారెడ్డి లోని టీఎన్జీవో భవన్ లో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా పైసల్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. చాలామంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇంకా రాలేదని, హెల్త్ కార్డు సమస్య ఇంకా పెండింగ్ లోనే ఉందని చెప్పారు. అదే సమయంలో ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోయిందని అన్నారు. వీటన్నిటిపై చర్చించడానికి గాను 9వ తేదీన సంగారెడ్డిలో మహాసభ జరుపుతున్నామని వివరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు పాత్రికేయులకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్నామని ప్రకటించారు.

జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లాలోని పాత్రికేయుల సమస్యల పరిష్కారమే తమ యూనియన్ లక్ష్యం అని వెల్లడించారు. అంతేకాకుండా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న మధ్య తరహా పత్రికలు, ఉర్దూ పత్రికలు,కేబుల్ టీవీ, ఫోటోగ్రాఫర్లు ,వీడియో గ్రాఫర్లు దశాబ్దాలుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు.





వారందరికీ ఈ మహాసభ ద్వారా భరోసా కల్పించనున్నట్లు చెప్పారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలం, హెల్త్ కార్డు, అక్రిడేషన్ కార్డులను సాధించడం జరుగుతుందన్నారు. మహాసభ నిర్వహణకు ఆహ్వాన కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, వేదిక అలంకరణ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామనారాయణతో పాటు

జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇతర ముఖ్యులు మహాసభకు హాజరవుతున్నందున అన్ని మండలాల నుంచి నియోజకవర్గ కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున పాత్రికేయులు తరలి కావాలని కోరారు. ఈ మేరకు ఆయా ప్రాంతాలలో సమన్వయం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రంలో నేడు తెలంగాణలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం గళమెత్తుతున్న సంఘం తనదేనని అన్నారు. అన్ని విభాగాల జర్నలిస్టుల ఐక్యతకు పాటుపడుతూ, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా మహాసభ పోస్టర్ ను విడుదల చేశారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అనిల్ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధిక్, జిల్లా కోశాధికారి మసూద్, ఇతర ముఖ్యులు సిద్దన్న పాటిల్, శ్రీనాథ్ ,బసవరాజ్ , హాజీ, వెంకటరెడ్డి, మల్లేశం,

బాసిత్ ,అన్వర్, మతీన్,విల్సన్, ఈశ్వర్ చవాన్, లక్ష్మణ్,సంగమేశ్వర్ , ప్రభాకర్, నజీర్,అంజయ్య, రమేష్ గౌడ్ ,వెంకటేష్, రవీందర్, సత్తార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ కరపత్రం ఆవిష్కరించిన సర్పంచ్

**రామన్నపేట వార్తా వేదిక సూర్య జులై 2**

రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్స కరపత్ర ఆవిష్కరణకు ముఖ్య అతిదులుగా గ్రామ సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉపసర్పంచ్ మోటె రమేష్ ఆవిష్కరించారు. అనంతరం ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ మాట్లాడుతూ నాలుగో తారీఖు శనివారం రోజున బ్రహ్మోత్సవ అంకురార్పణ ప్రత్యేక పూజల, ధ్వజారోహణ అనంతరం హోమము నిర్వహించబడును.

ఆదివారం ఐదో తారీకు రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు 11 గంటల 15 నిమిషాలకు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడును. అనంతరం ఒంటిగంటకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుంది.

సోమవారం ఆరో తారీఖు నాడు తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో రామన్నపేట మండల మరియు పట్టణ ప్రజలు పెద్దాయత్తున పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని తెలిపారు.

కార్యక్రమంలో సాల్వేర్ అశోక్, జెల్ల వెంకటేష్, గోదాసు సుగ్రీవులు, ఊట్కూరు నరసింహ, వనం అంజయ్య, కోట సుధాకర్, పూజారి శ్రీనివాస్ ఆచార్యులు, భూసాని యాదగిరి, రాధా కిషన్, వార్డు సభ్యులు సుర్వి హరిబాబు, ఊట్కూరు శీను, ఆలయ కమిటీ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం జులై 3, 2026
సంపుటి : 2, సంచిక : 44
Follow:




# విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలి

- ఉన్నత పాఠశాలలో బోధనేతర సిబ్బంది నియమించాలి
- పద్మనగర్ పాఠశాల సర్వేలో పలు సమస్యలు

**నల్లగొండ బ్యూరో, జులై 2 (వార్తా వేదిక సూర్య ) :** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదుపు ఉపాధ్యాయులను కేటాయించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వ పాఠశాల సర్వేలో భాగంగా 35 వ డివిజన్ పద్మనగర్ లోని మిరియాల కమలమ్మ వెంకటేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమస్యలపై సర్వే చేయడం జరిగింది ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. 230 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఆరుగురు టీచర్లు ఒక హెడ్మాస్టర్ మాత్రమే ఉన్నారని అన్నారు ఉన్నత పాఠశాల కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ ఉండాలని సైన్స్ ల్యాబ్ లైబ్రరీ లాంటి వాటికి గదులు లేవని అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో పట్టణ నడిబొడ్డున ఉన్న పాఠశాలకు బాలురకు కనీస టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే స్కూల్స్ సెలవుల్లో చేపట్టాల్సిన మరమ్మత్తులను పాఠశాలలు ప్రారంభమైన తర్వాత గర్ల్స్ టాయిలెట్స్ కూడా ఇప్పుడు మరమత్తులు చేపడుతున్నారని దాని ద్వారా విద్యాభివృద్ధికి తీవ్ర ఆటంకం జరుగుతుందని అన్నారు. పాఠశాలకు ఆట స్థలం లేదని ప్రత్యామ్నాయంగా పరిసర ప్రాంతాల్లో ఆట స్థలం కేటాయించాలని పిఈటి పోస్ట్ భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఉపాధ్యాయులను తాత్కాలికంగా డిప్యూటేషన్ అయినా చేయాలని బాలురులకి టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం 17,35 వ వార్డు శాఖ కార్యదర్శి గంజి నాగరాజు, సహాయ కార్యదర్శి ఎస్ కే జానీ, శాఖ సభ్యులు గంజి రాజేష్, మారేపల్లి సత్తయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమల మనుగడకు పటిష్ట నీటి నిర్వహణే కీలకం

**- టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య, జూన్ 2:** పరిశ్రమల స్థాపనతో పాటు పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల కాపాడుకోవడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని 'ది పార్క్' హోటల్‌లో గురువారం జరిగిన "నీటి భద్రత – పారిశ్రామిక స్థిరత్వం" ఉన్నత స్థాయి సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, నీటి భద్రత లేకపోతే శాశ్వత పారిశ్రామిక వృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే ప్రతి పారిశ్రామిక పార్కులోనూ జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానాన్ని, అధునాతన మురుగునీటి శుద్ధి ప్లాంట్లను తప్పనిసరి చేస్తామని వెల్లడించారు. పరిశ్రమలు తమ సామాజిక బాధ్యత (జూ=) నిధులను స్థానిక చెరువుల పునరుద్ధరణకు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వసతుల మెరుగుదలకు కేటాయించాలని ఆమె పిలుపునిచ్చారు. భూగర్భ జలాలు పడిపోతున్న ప్రస్తుత తరుణంలో పరిశ్రమలు ఐఓటీ (×శీ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) వంటి స్మార్ట్ సాంకేతికతను ఉపయోగించుకుని నీటి వృధాను, లీకేజీలను అరికట్టాలని సదస్సులో పాల్గొన్న నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 100 మందికి పైగా పారిశ్రామిక ప్రతినిధులు, పర్యావరణ నిపుణులు మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొని పారిశ్రామిక నీటి నిర్వహణపై విస్తృతంగా చర్చించారు.






# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకుల అరెస్టు

**వలిగొండ జూలై 2 (వార్తా వేదిక సూర్య) :** 2 జూలై 2026 న హైదరాబాద్ ఉప్పల్ భగాయత్ భూములను తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల చొప్పున ఇవ్వాలని కల్వకుంట్ల కవిత తెలంగాణ రాష్ట్ర సేన(టిఆర్ఎస్) పిలుపు ఇచ్చి ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి మాట్లాడుతూఈ పిలుపుతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వాన నడుస్తున్న టఫ్ కి సంబంధం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయటానికి కేకే నాయకత్వాన ఒక కమిటీని వేసిన విషయము అందరికీ తెలిసిందే,అయితే మా సంస్థ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఎలాంటి పిలుపు ఈ సందర్భంగా ఇవ్వలేదు.

మరో పార్టీ ఇచ్చిన పిలుపును ఆసరా చేసుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు, కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం విడ్డూరం.

గతంలోనే మాకు సంబంధం లేని పిలుపులో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేసినందుకు పోలీసు ఉన్నతాధికారులను కలిసి గౌరవ డాక్టర్ సీమ శ్రీనివాస్ విన్నవించగా ఇలాంటి చర్యలు ఇకముందు జరగవు అని హామీ ఇచ్చి ఉన్నారు.వలిగొండ పోలీసులు అరెస్టు చేసిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టఫ్)

శీలం స్వామి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులుబత్తిని రవీందర్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి, కదిరేని స్వామి యాదాద్రి జిల్లా కార్యదర్శి లు ఉన్నారు.



# 10 న విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

**- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు**




**నల్లగొండ బ్యూరో, జులై 2 (వార్తా వేదిక సూర్య ) :** గురువారం నల్లగొండ పట్టణంలో వామ పక్ష విద్యార్థి సంఘాల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, పిడి ఎస్ యు జిల్లా కార్యదర్శి పవన్ మాట్లాడుతూ ఈనెల 10 వ తేదీన విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నామని అన్ని రంగాల విద్యాసంస్థలు సహకరించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు నుండి విద్యాశాఖకు మంత్రి పదవి కేటాయించకుండా ముఖ్యమంత్రి దగ్గర ఉంచుకోవడం దుర్మార్గమని అన్నారు. 27 వేల ప్రభుత్వ పాఠశాలలను , నాలుగు వేల పాఠశాలలకు తగ్గిస్తామని చెప్పడం పేద విద్యార్థులకు అన్యాయం చేయడం అని అన్నారు. విద్యా శాఖలో ఖాళీగా ఉన్న, డీఈవో, ఎం ఈ ఓ, ఇతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలలో, జూనియర్ కళాశాలలో విచ్చలవిడిగా ఫీజులు పెంచారని, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని, పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని, ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ప్రైవేటు పాఠశాలలో ఇస్తాను రాజ్యాంగ పుస్తకాలు, యూనిఫామ్, డైరీలు అమ్ముతున్నారని, విద్యార్థుల సొమ్ము దోచుకు తింటున్నారని విమర్శించారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజులు నియంత్రించకపోతే, దాడులు చేస్తామని హెచ్చరించారు.

# 10వ జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**- బిఎస్.ఎఫ్.ఐ.జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు**

**మోత్కూరు, జూలై 02 ( వార్త వేదిక సూర్య ):** విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విద్య హక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు,యువత, ప్రజాసంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు తీవ్రమైన మౌళిక సదుపాయాల కొరతతో పాటు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు గత రెండేళ్ల నుంచి సకాలంలో విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువును కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. "స్కాలర్ షిప్ బిక్ష కాదు... విద్యార్థుల హక్కు" అని ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలురకు మరుగుదొడ్లు నిర్మించాలని, తాగునీరు, ఫర్నిచర్, విద్యుత్, తరగతి గదులు తదితర మౌళిక సదుపాయాలను కల్పించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల నుండి మోత్కూరు మండల కేంద్రానికి చదువుకోడానికి వచ్చే విద్యార్థుల కోసం అనుకూల సమయాలల్లో ఆర్టీసీ బస్సులను నడపాలని, విద్యార్థుల భద్రత దృష్ట్యా కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యార్థుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం చేపడుతున్న ఈ ఉద్యమంలో భాగంగా ఈనెల 10న నిర్వహించే విద్యాసంస్థల బంద్‌లో విద్యార్థులందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని నాగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రోహిత్,చరణ్ అనిల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగిన కరెంట్ బస్సులు.. కష్టాల్లో ప్రజలు

**- పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటీయూసీ కార్యదర్శి**



**నల్లగొండ బ్యూరో, జులై 2 (వార్తా వేదిక సూర్య ) :** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో నడుస్తున్న ఎలక్ట్రికల్ బస్సులు ఈరోజు ఆకస్మికంగా నిలిపివేయటం జరిగిందనీ దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ బస్ ప్రమాదంలో కాలిపోయిన సంఘటన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఈవి బస్సుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ప్రైవేట్ జేబీఎం సంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల ప్రభుత్వం ఎలక్ట్రికల్ బస్సులు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బస్సు ప్రమాదవశాత్తు కాలిపోయిన సమయంలో బస్సులో ప్రయాణికులు లేకపోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. ఎలక్ట్రికల్ బస్సులను రోడ్లమీదకి తీసుకొచ్చే ముందు బస్సుల ఫిట్నెస్ బాడీ బిల్డింగ్ ఇతర ఎలక్ట్రికల్ సమస్యలన్నీ చూడకుండానే డిపోలకు పంపినార అని ప్రశ్నించారు. ఆర్టీసీ వారు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా అకస్మాత్తుగా బస్ లు నిలుపుదల చేయడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎక్స్ ప్రెస్ బస్సులకు డీలక్స్ బోర్డులతో నడుపుతున్నారని ఆర్డినరీ బస్సులకి ఎక్స్ ప్రెస్ బోర్డు వేస్తున్నారని ఇది ప్రయాణికులను దోపిడీ చేసే మార్గమని అన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టకుండా బస్సులు అర్ధాంతరంగా రద్దు చేయడం ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నాయని ఆర్టీసీ సొంతంగా బస్సులు తయారు చేసే శక్తి నైపుణ్యం ఉన్నప్పటికీ ప్రైవేటు బస్సులను తీసుకొని రావడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. తక్షణమే జిబిఎం బస్సులు రద్దుచేసి ప్రభుత్వ సొంతంగా బస్సులను తయారుచేసి ప్రభుత్వ ఆదీనంలోనే బస్సులను నడపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**